
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
A/c No. 13611201000101, IFSC No. UBIN0813613
Bank:Union Bank of India, Kanipakam
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls

E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.



సంపుటి : 23 | సంచిక : 62 | ది.10-5-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## ఎన్డీఏ కూటమితో పేదలకు నష్టం : సీఎం జగన్?

● చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని ధ్వజం ● సంక్షేమ పథకాలకు డబ్బులు చెల్లించనివ్వకుండా ఈసీపై ఎన్డీఏ ఒత్తిడి చేసిందని మండిపాటు ● ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఉండాల్సిందేనని స్పష్టీకరణ



**అనంతపురం,మే 9 (వార్తాప్రభ) :** ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామన్న బీజేపీతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎలా జతకడతారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. చంద్రబాబుది ఊసరవెల్లి రాజకీయమని, మైనార్టీల ఓట్ల కోసం వారిపై కపట ప్రేమ కురిపిస్తున్నాడని జగన్ ధ్వజమెత్తారు. ముస్లింలకు ఎట్టిపరిస్థితుల్లోనూ నాలుగు శాతం రిజర్వేషన్లు కొనసాగాల్సిందేనని తేల్చి చెప్పారు. అనంతపురం జిల్లా కల్యాణదుర్గం లో గురువారం నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో వైఎస్ జగన్ పాల్గొని మాట్లాడారు. రైతులు, మహిళలు, విద్యార్థులకు డబ్బులు చెల్లించనివ్వకుండా తెలుగుదేశం, జనసేన, బీజేపీలు కుట్ర పన్నాయని ఆరోపించారు. సుమారు రూ.14,165 కోట్ల చెల్లింపులకు ఎన్నికల కమిషన్ అనుమతినివ్వలేదని జగన్ చెప్పారు. ఓ వైపు తెలంగాణలో రైతులకు డబ్బులు చెల్లించేందుకు అనుమతులిచ్చిన ఎన్నికల కమిషన్ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం పర్మిషన్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి కుట్రలు చేసి ఒత్తిడి చేయడంతోనే ఎన్నికల కమిషన్ తమకు అనుమతినివ్వలేదని జగన్ విమర్శించారు. రాష్ట్రంలో ఐదేళ్ల నుంచి అమలులో ఉన్న సంక్షేమ పథకాల చెల్లింపునకు ఎన్నికల కమిషన్ అనుమతినివ్వకపోవడానికి ఎన్డీఏ కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీలే కారణమని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో జగన్ కు ఓటు వేస్తే మరో ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, ఓటు వేయకుంటే నవరత్నాల పేరుతో ఉన్న సంక్షేమ పథకాలను చంద్రబాబు ఆపేస్తారని జగన్ చెప్పారు. మేనిఫెస్టో విశ్వసనీయతకు అర్థం చెప్పింది వైసీపీ ప్రభుత్వమేనని జగన్ స్పష్టం చేశారు. ప్రభుత్వ బడుల్లో నాడు నేడు ద్వారా మౌలిక వసతుల కల్పించామని, ఇంగ్లిషు మీడియంలో బోధన తీసుకొచ్చామని తెలిపారు. మూడో తరగతి నుంచే టోఫెల్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా జగన్ గుర్తు చేశారు. ఇంటివద్దకే పౌర సేవలు అందించేలా ఈ ఐదేళ్ల కాలం పాలించామని చెప్పారు. చంద్రబాబు తను ముఖ్యమంత్రిగా చేసిన కాలంలో చెప్పుకోదగ్గ పనులు లేకే ఇతర పార్టీలతో కలసి ఎన్నికలకు వెళ్తున్నారని జగన్ విమర్శించారు. 2014లో రైతు రుణమాఫీ, పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక మేనిఫెస్టోను చెత్త బుట్టలో పడేసిన చరిత్ర చంద్రబాబుదని తెలిపారు. ఏనాడు పేదవారికి సెంటు స్థలం కూడా ఇవ్వని చంద్రబాబు...ఇప్పుడు పేదలకు జగన్ భూములు, ఇళ్లు ఇస్తుంటే ఏడుస్తున్నాడని ఎద్దేవా చేశారు.

## వైఎస్ జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు : కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి

● ఏపీలో మే 13న ఎన్నికలు... జూన్ 4న ఫలితాలు ● ఈ వ్యవధిలో యూరప్ ట్రిప్ ప్లాన్ చేసుకున్న సీఎం జగన్ ● నిన్న నాంపల్లి సీబీఐ కోర్టులో జగన్ పిటిషన్ పై విచారణ ● నేడు కౌంటర్ దాఖలు చేసిన సీబీఐ ● ఇప్పటికే జగన్ ఓసారి విదేశాలకు వెళ్లొచ్చారన్న సీబీఐ ● తదుపరి విచారణ ఈ నెల 14కి వాయిదా

**హైదరాబాద్,మే 9 (వార్తాప్రభ) :** బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ లో పర్యటించేందుకు అనుమతి ఇవ్వాలని, ఆ మేరకు విదేశాలకు వెళ్లేందుకు బెయిల్ షరతు సడలించాలని ఏపీ సీఎం జగన్ నాంపల్లి సీబీఐ కోర్టులో దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నిన్న విచారణ జరిపిన సీబీఐ న్యాయస్థానం... కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, సీబీఐ నేడు కోర్టులో తమ వాదనలు వినిపించింది. జగన్ విదేశీ పర్యటనకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వొద్దని కోర్టును సీబీఐ కోరింది. అక్రమాస్తుల



కేసులో విచారణ కొనసాగుతున్న దశలో విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే ఓసారి ఆయన విదేశాలకు వెళ్లొచ్చారని గుర్తుచేసింది. వాదనలు విన్న అనంతరం సీబీఐ న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. తదుపరి విచారణ మే 14న ఉంటుందని పేర్కొంది. కాగా, సీఎం జగన్ కోర్టు అనుమతి వస్తే ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశీ పర్యటన చేయాలని భావిస్తున్నారు. ఏపీలో మే 13న పోలింగ్ జరగనుండగా, ఫలితాలు జూన్ 4న వెల్లడి కానున్నాయి. ఈ వ్యవధిలో ఆయన కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనకు ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది.

## మరో అవకాశమిస్తే డోన్ ను అగ్రభాగాన నిలబెడతా..

● ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

**నంద్యాల,మే 9 (వార్తాప్రభ) :** బేతంచెర్ల ప్రజలు మరో అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అగ్రభాగన నిలబెడతానని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. బేతంచెర్ల పట్టణంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రి బుగ్గన నివాసం నుంచి మొదలైన ర్యాలీకి అడుగడుగునా స్థానిక ప్రజలు జననీరాజనం పలికారు. తన ముత్తాత బీపీ శేషారెడ్డి కాలం నుంచి 'బుగ్గన' కుటుంబానికి అండగా ఉన్న బేతంచెర్ల ప్రజలకు శిరస్సు వంచి మంత్రి బుగ్గన నమస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ తరతరాల స్థానికేతరుల పాలనలో డోన్ నియోజకవర్గం ఏం అభివృద్ధి సాధించిందని ఆయన సూటిగా ప్రశ్నించారు. తాను రాజకీయాల్లోకి రావాలనుకున్నప్పుడు బేతంచెర్ల వాళ్లు కూడా రాజకీయాలు చేస్తారా అంటూ కొందరు అవహేళనగా మాట్లాడారని మంత్రి ప్రస్తావించారు. అలా అవమానించిన వారందరికీ చేతలతో సమాధానం చెబుతూ రూ.3వేల కోట్లతో డోన్ స్వరూపాన్ని మార్చినట్లు పేర్కొన్నారు. కూటమి మేనిఫెస్టో కరపత్రాలు కేవలం ఉగ్గాని, బజ్జీల పొట్లాలు కట్టుకోవడానికే ఉపయోగపడుతుందన్నారు. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు భవిష్యత్ కే గ్యారంటీ లేని పరిస్థితుల్లో భావితరాలకు ఎలా భరోసానిస్తారన్నారు. ఎవరు చెప్పేది నిజం..ఎవరి మాటంటే నమ్మకం..ఎవరు చేసింది అభివృద్ధి అని ప్రజలు ఆలోచించి మరీ ఓటేయాలన్నారు. ముస్లిం మైనారిటీ బాలిక ఆయేషాకు చంద్రబాబు 2014లో ఇచ్చిన హామీ ప్రకారం ఖాతాలో డబ్బులు వేశారా అంటూ మంత్రి బుగ్గన హిందీలో చేసిన ప్రసంగానికి ప్రజలు ఈలలు, కేరింతలు వేశారు. మంత్రి బుగ్గన



వేలాది మంది జనానికి అభివాదం చేస్తూ ముందుకు సాగుతుండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా నృత్యాలు చేశారు. బేతంచెర్ల రూపురేఖలు మార్చిన బుగ్గనకు రెండు భారీ గజమాలలతో స్థానిక ప్రజలు సత్కరించారు. పూలవర్షం కురిపిస్తూ అడుగడుగునా మంత్రి బుగ్గనకు బేతంచెర్ల ప్రజలు ఘనస్వాగతం పలికారు.

**ఐదేళ్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిన మంత్రి బుగ్గన : ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి..** ఎంతో వెనుకబడిన డోన్ నియోజకవర్గాన్ని ఐదేళ్లలో అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా మంత్రి బుగ్గన మార్చారని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. తన పార్లమెంట్ లో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఇంత వేగంగా అభివృద్ధిలో ముందుడం నిజంగా అద్భుతమన్నారు. తాగునీరు, సాగునీరు, ఆలయాలు, విద్యాలయాలు, రహదారుల వంటి సకల వసతులను ఏర్పాటు చేసి డోన్ అంటే బుగ్గన గొర్తొచ్చేలా చేశారన్నారు.

## బిజెపి పార్టీ ద్వారానే దేశంలో సుస్థిర పాలన

● రాజస్థాన్ ముఖ్యమంత్రి 'భజన్ లాల్ శర్మ



**తొర్రూర్,మే 9 (వార్తాప్రభ) :** బిజెపి ప్రభుత్వం ద్వారానే దేశంలో సుస్థిర పాలన ప్రజలకు అందించడం జరుగుతుందని, రాజస్థాన్ బిజెపి ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ అన్నారు. గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బిజెపి పాలకుర్తి జనసభ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో భారతదేశ సర్వభౌమ అధికారాన్ని కాపాడడం జరిగిందని, మోడీ పాలనలో దేశం దేశ ప్రజలు పూర్తి భద్రతతో జీవిస్తున్నారని వారు తెలిపారు. కరోనా కష్టకాలంలో కూడా దేశ ప్రజల్ని కాపాడుకొని ప్రపంచంలోనే దేశ గౌరవాన్ని హౌనిత్యాన్ని చాటి చెప్పిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కరోనా టీకాను ఉత్పత్తి చేసి దేశ ప్రజలకు అందించి ప్రపంచ దేశాలకు కూడా టీకాను అందించిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు. దేశ ప్రధానిగా గత పది సంవత్సరాలుగా కొనసాగుతూ ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలబెట్టిన వ్యక్తి మోడీ అన్నారు. కావున దేశంలో నరేంద్ర మోడీ హ్యాట్రిక్ ప్రధానిగా చరిత్ర సృష్టించబోతున్నాడని వారు తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితేనే భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వారు ఆకాంక్షించారు. దాని మూలంగానే నరేంద్ర మోడీని దేశ ప్రధాని గా బలపరిచే దిశగా వరంగల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి అయిన అరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో,మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు,మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి , జిల్లా అధ్యక్షుడు వైవీ రావు, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా,మండల నాయకులు పల్లె కుమార్,రంగు రాములు, దొంగరి మహేందర్,కొలుపుల శంకర్, సాయిని ఝాన్సీ,కస్తూరి పులేందర్,అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, వడ్లకొండ రవి,బొమ్మనబోయిన సుధాకర్,ఉపేందర్,సత్తెన్న, రాజేష్, తిరుపతి రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

## మే 13 న ప్రజలు వైసీపీ ఫ్యాన్ కి ఉరి వెయ్యాలి

● బొత్సతో మోదీని తిట్టిస్తున్న జగన్ కి నేరుగా విమర్శించే దమ్ము ఉందా? ● ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స జగన్ కి తాకట్టు పెట్టారు ● జగన్ తప్పుడు ప్రచారం నమ్మెద్దు, నేనొస్తే రెట్టింపు సంక్షేమం ● పట్టాదారు పాసు పుస్తకాలపై ఉండాల్సింది జగన్ బొమ్మకాదు రాజముద్ర ● కూటమి అధికారంలోకి రాగానే హోంగార్డుల జీతాలు పెంచుతా ● టీడీపీకి కంచుకోట.. ఉత్తరాంధ్రపై టీడీపీకి ప్రత్యేక ప్రేమ ఉంది ● చీపురుపల్లికి పరిశ్రమలు తెస్తా...తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి మీ పొలాలకు నీళ్లిస్తా ● చీపురుపల్లి ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు





**చీపురుపల్లి,మే 9 (వార్తాప్రభ) :** వైసీపీ అవినీతి, అరాచక, దోపిడి ప్రభుత్వానికి మే 13న ప్రజలు ఉరి వెయ్యాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం నాడు విజయనగరం జిల్లా చీపురుపల్లిలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....మేం అధికారంలోకి రాగానే బాదుడు లేని సంక్షేమం అందిస్తాం, పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తాం. ఉత్తరాంధ్రకు బొత్స ఏం చేశారు?విశాఖను సాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలు దోచుకుంటుంటే నోరు మెదపకుండా వాళ్లకు బొత్స ఊడిగం చేశారు. ఉత్తరాంధ్ర.. టీడీపీకి కంచుకోట. ఉత్తరాంధ్రపై టీడీపీకి ప్రత్యేక ప్రేమ ఉంది. ఉత్తరాంధ్రలో ఎక్కువగా బీసీలున్నారు, ఉత్తరాంధ్ర ఆత్మగౌరవాన్ని బొత్స తాకట్టు పెట్టారు. ఉత్తరాంధ్ర పదవులన్నీ బొత్స కుటుంబానికే కావాలి. బొత్స సోదరుడు అప్పలనర్సయ్య గజపతి నగరం ఎమ్మెల్యే, మేనల్లుడు చిన్న శ్రీను జడ్పీ చైర్మన్, మరొక తమ్ముడు అప్పల నాయుడు నెల్లిమర్ల ఎమ్మెల్యే, బొత్స భార్య విశాఖ ఎంపీ ఉత్తరాంధ్రలో బొత్స కుటుంబం తప్ప ఇంక వేరే ఎవరూ సమర్థులు లేరా? బొత్స కుటుంబానికి సీట్లు ఇచ్చారని జగన్ ఉత్తరాంధ్రను దోచుకున్నా పట్టించుకోవడం లేదు.

**మోదీ గురించి మాట్లాడే ధైర్యం జగన్ కి ఉందా?..** మోదీ అవినీతి పరుడని బొత్స మాట్లాడుతున్నారు. మోదీ గురించి బొత్స కాదు.. ధైర్యం ఉంటే జగన్ మాట్లాడాలి. మరుసటి రోజు జగన్ ఎక్కడుంటారో చూడండి. బటన్ నొక్కి ప్రజలకు జగన్ ఇచ్చినది ఎంత.. జగన్ తిన్నదెంత? 5 ఏళ్లలో ప్రజల జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగాయా? జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే..ఎప్పుడూ నిజం మాట్లాడరు. సంక్షేమానికి పుట్టినిల్లు టీడీపీ, అన్నక్యాంటీన్, పండుగ కానుకలు, చంద్రన్న భీమా వంటి 100 సంక్షేమ పథకాలు అమలు చేశాం. కానీ జగన్ రూ. 10 ఇచ్చి రూ. 100 దోచుకుంటున్నారు. జగన్ మ్యానిఫెస్టోలో పాత అంశాలే పెట్టి తన చేతకానితనాన్ని నిరూపించుకున్నాడు. టీడీపీ హయాంలో ఒక్కసారి కరెంట్ చార్జీలు పెంచలేదు, నేడు 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. మద్య నిషేధంపై జవాబు చెప్పి జగన్ ఓటు అడగాలి. నాడు రూ. 60 ఉన్న క్వాటర్ నేడు రూ. 200 కి అమ్ముతున్నారు. ఈ డబ్బంతా జగన్ జేబులోకి వెళ్తున్నాయి. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు ఎందుకు పెంచారో చెప్పాలి? జగన్ కి ఓటడిగే అర్హత లేదు. జగన్ రెడ్డివి నకిలీ రత్నాలు. ప్రజల జీవితాలను మార్చేందుకే సూపర్ సిక్స్ తెచ్చాం. వచ్చే ఐదేళ్లు అద్భుతంగా పనిచేసి ప్రజల రుణం తీర్చుకుంటా. డ్వాక్రా సంఘాలు, పొదుపు సంఘాలు పెట్టింది నేనే. మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చింది టీడీపీనే. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత నాది.

**సూపర్ సిక్స్..** ఆడబిడ్డ నిధి కింద మహిళలకు నెలకూ. 1500 ఇస్తాం, తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా..ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 15 వేలిస్తాం. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సౌకర్యం కల్పిస్తాం. డ్రాక్రా మహిళలకు రూ. 10 లక్షల వరకు వడ్డీలేని రుణం అందిస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సమన్వయంతో మహిళల్ని లక్షాధికారుల్ని చేస్తాం. జగన్ ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్నాడు...ఇచ్చాడా? మెగా డీఎస్సీ అన్నాడు..ఇచ్చాడా? కూటమి అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీపైనే పెడతా. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలిస్తాం. చీపురుపల్లిలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. నెలకు నిరుద్యోగ భృతి రూ. 3 వేలిస్తాం. అన్నదాత కింద రైతుకు ఏడాదికి రూ. 20 వేలిస్తాం. తోటపల్లి రిజర్వాయర్ పూర్తి చేసి నెలలో మీ పొలాలకు నీళ్లిస్తా. సంపద సృష్టించి ఆ సంపదను పేదలకు పంచుతా. ఫించన్ రూ. 200 ని రూ. 2 వేలకు పెంచా. కూటమి అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెల నుంచే నెలకు రూ. 4 వేల పింఛన్ ఇంటి దగ్గరే ఇస్తాం. కానీ జగన్ మాత్రం 2028కి రూ. 500 కి పెంచుతాడంట. ఏది మంచిదో ప్రజలు ఆలోచించండి.

**మే 13 న ప్రజలు వైసీపీ ఫ్యాన్ కి ఉరి వెయ్యాలి..**మీ పట్టాధారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మేంటి? ఆ భూములేమైనా జగన్ తాత ఇచ్చాడా? వైసీపీ నేతలకు పిచ్చి పట్టింది, విచక్షణా మర్చిపోయారు. ఇప్పుడిచ్చిన పాసుపుస్తకాలన్నీ చింపి చెత్తబుట్టలో వేస్తాం, ఆ పుస్తకాలు రద్దు చేసి కూటమి అధికారంలోకి రాగానే రాజముద్రతో పాసుపుస్తకాలు జారీ చేస్తాం. జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చారు, అది వస్తే మీ భూమి మీ పేరు మీద ఉండదు. 1 బీ, అడంగల్ ఏమీ ఉండదు. రికార్డులు తారు మారు చేసి తన వాళ్ల పేర్ల మీద రాసుకుంటారు. సెంటు భూమి అమ్మాలన్నా సైకో జగన్ అనుమతి కావాలి, అధికారంలోకి రాగానే ఈ చట్టం రద్దు చేస్తాం. ప్రజలు వైసీపీ ప్రభుత్వ ఉరి నుంచి బయట పడాలంటే మే 13 న జగన్ ఫ్యాన్ కి ఉరివేయాలి.

**జగన్ తప్పుడు ప్రచారం నమ్మెద్దు, నేనొస్తే రెట్టింపు సంక్షేమం..** నేనొస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నేను వస్తే సంక్షేమ పథకాలు పెంచుతా, ఉద్యోగాలు, ఉపాధి కల్పించి ప్రజల ఆదాయం పెంచుతాం.

## మే 10వ తేదీ ఇండియా కూటమి ఎన్నికల సభ

● ముఖ్య అతిథులుగా మల్లిఖార్జున్ ఖర్గే, సీతారం ఏచూరి, డి.రాజా ● మే నెల 11న కడప సభకు రాహుల్ గాంధీ ● ఏఐసిసి ఏపి వ్యవహారాల బాధ్యులు మాణిక్కం ఠాగూర్

**అమరావతి,మే 9 (వార్తాప్రభ) :** మేనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో ఇండియా కూటమి సభ జరుగుతుందని ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే, సి.పి.ఐ, సి.పి.యం. జాతీయ ప్రధాన కార్యదర్శులు సీతారాం ఏచూరి, డి.రాజా లు హాజరవుతున్నారని తెలిపారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాణిక్కం ఠాగూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే అవినీతి, అక్రమాలు, ల్యాండ్, శ్యాండ్, భూకబ్జాలు గత అయిదేళ్ల కాలంలో నరేంద్ర మోదీకి కనిపించలేదని బిజెపితో అంటకాగుతున్న వైకాపా కు మోడీ కొమ్ముకాసారని, ఇప్పుడు అవినీతని గగ్గోలు పెడుతున్నారని, ఇది హాస్యాస్పదంగా ఉందని మాణిక్కం ఠాగూర్ అన్నారు. మే నెల 11వ తేదీన కడప సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారని తెలిపారు. ఏపిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిలా రెడ్డి వివేకానంద రెడ్డి హత్య విషయంలో వారి కుటుంబానికి న్యాయం జరగాలని పోరాడుతున్నారని అన్నారు. 10వ తేదీన ఇండియా కూటమి ఎన్నికల సభ కరపత్రాన్ని మాణిక్కం ఠాగూర్ విడుదల చేశారు. ఈ విలేకరుల




సమావేశంలో ఆయనతో పాటు ఏపిసిసి ఎన్నికల పరిశీలకులు మనోజ్ చౌహాన్, ఏపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.గురునాధం, కొలనుకొండ శివాజి, ఏపిసిసి అడ్మినిస్ట్రేషన్, ఆర్గన్కెజేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎన్.రాజా, ప్రధాన కార్యదర్శి ఖుర్షిదా, విజయవాడ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎం కొట్టుకు పరాభవం

● పోలింగ్ కేంద్రం నుంచి తరిమిన ఉద్యోగులు



**తాడేల్లిగూడెం, మే 9 (వార్తాప్రభ) :** ఏపీ డిప్యూటీ సీఎం, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు పరాభవం తప్పలేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల ప్రక్రియలో.. అభ్యర్థి పోలింగ్ స్టేషన్ లోకి అనుమతించటానికి వీల్లేదని ఉద్యోగులు ఎదురు తిరిగారు. దీంతో మంత్రి కొట్టు సత్యనారాయణపై ఉద్యోగులో ఎంత అనురాగం, ఆప్యాయత ఉందో ఈ ఘటన నిరూపిస్తుంది. తాడేపల్లిగూడెంలో గురువారం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేస్తున్న ఉద్యోగులని మంత్రి కొట్టు సత్యనారాయణ బెదిరించటంతో ఉద్యోగులు తిరగబడ్డారు. మీరు బెదిరిస్తే బెదిరిపోయే రోజులు పోయాయి అంటూ మంత్రి పై ఉద్యోగులు చెలరేగిపోయారు. పోలింగ్ స్టేషన్ నుంచి బయటకు పోతావా? లేదా? ప్రశ్నించారు. అప్పటికీ పోలీసులు ఉద్యోగులను సముదాయించే ప్రయత్నం చేశారు. మర్యాదగా మంత్రిని బయటకు పంపించండి అని ఉద్యోగులు డిమాండు చేశారు. ఈ స్థితిలో మారు మాట్లాడలేని స్థితిలో మంత్రి కొట్టు సత్యనారాయణ మౌనంగా కార్యాలయం బయటకు వెళ్లారు. మంత్రిగా ఎంత చెలాయించినా.. అధికారంతో దూరమైతే.. జనం ఎంతగా చీదరించుకొంటారో? ఈ ఘటన నిరూపిస్తుంది.

# కార్పోరేట్లకు కొమ్ముకాసే శక్తులను తరిమికొట్టండి-బొర్రా కిరణ్

● మైలవరం,జి.కొండూరు మండలాల్లో విస్తృత ప్రచారం నిర్వహించిన కిరణ్





**మైలవరం,మే 9 (వార్తాప్రభ) :** కార్పొరేట్లకు కొమ్ముకాసే బీజేపీ,బీజేపీ బలపరిచిన కూటమి అభ్యర్థులను తరిమికొట్టాలని ఇండియా వేదిక బలపరిచిన మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొర్రా కిరణ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మైలవరం నియోజకవర్గ కేంద్రం లోని అయ్యప్ప నగర్,ఎస్సీ కాలనీ,పూరగుట్ట అలాగే జి.కొండూరు మండలం లోని పలు గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ బీజేపీ,దాని మిత్రపక్షాల కు మరొకసారి అవకాశం ఇస్తే ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటు శక్తులకు ధారాధత్వం చేస్తారని అన్నారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మతకలహాలు సృష్టిస్తారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైసీపీ, తెదేపా,జనసేన పార్టీలకు ఎవరికి ఓటు వేసిన బీజేపీ కి వేసినట్లేనని అన్నారు. తనను గెలిపిస్తే మైలవరం నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోరుకునే ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థుల్ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# అలవికాని హామీలు చెప్పడు మన జగనన్న బాబాయ్



**విస్సన్నపేట,మే 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ఇందిరా నగరంలో వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ పిల్లి రాజేష్ ఈవీఎం డెమో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చేయగలిగిన పథకాలే మేనిఫెస్టో ద్వారా ఎన్నికల ముందు చెప్పే ప్రజా నాయకుడు మన జగనన్న బాబాయి అని ఆయన చెప్పడం జరిగింది. ఎన్నికల ముందు తమ మేనిఫెస్టో ద్వారా గెలవక ముందు ఒక మాట గెలిచాక వేరొక మాట చెప్పే వ్యక్తి వైఎస్ జగన్మోహన రెడ్డి కాదన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా ఆపింది మన జగనన్న అని కులమత రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలను సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో అందించిన ముఖ్యమంత్రి వైఎస్ఆర్ తనయుడు అని చెప్పారు. పావలా ఇచ్చి రూపాయి ముప్పావలా ప్రచారం చేసుకుని నైజం జగనన్నకు లేదన్నారు. అర్హత ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారికి కూడా ప్రభుత్వ పథకాలు అందిస్తూ అందరివాడిగా జగనన్న ప్రజల గుండెలలో గూడు కట్టుకున్నారన్నారు. రాజకీయ లబ్ధి కొరకు ఒక వ్యక్తికి రెండుసార్లు పార్టీ కండువా కప్పి గ్లోబల్ ప్రచారం చేసుకోమన్నారు. విజయవాడ ఎంపీ అభ్యర్థిగా కేసినేని నాని అన్నకు తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నల్లగట్ల స్వామి దాసు అన్నకు రెండు ఈవీఎంలలో రెండవ గడిలో ఉన్న రెండు ఫ్యాన్ గుర్తులపై విడివిడిగా రెండుసార్లు బటన్ లైట్ వెలిగేది చూసుకొని మీ పవిత్రమైన ఓటును నొక్కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. 185వ పోలింగ్ బూత్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో దుంగా గంగరాజు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

# పింఛన్ వస్తుందా అన్న ఆప్యాయతకు కేరాఫ్ అడ్రస్ ఆయన

● వైసిపి స్టేట్ జనరల్ సెక్రటరీ (ఎస్సీ సెల్) మేడా శ్రీనివాసరావు



**విస్సన్నపేట,మే 9 (వార్తాప్రభ) :** వైసీపీకి తమ పవిత్రమైన ఓటు వేయాలని డెమో ఈవీఎం అవగాహన కార్యక్రమంలో మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని తాత కుంట్ల గ్రామ ప్రజలను కలిసిన కార్యక్రమంలో వైసిపి స్టేట్ జనరల్ సెక్రటరీ (ఎస్సీ సెల్) మేడా శ్రీనివాసరావు చెప్పారు. సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో ఇంటి వద్దకే పింఛన్ తో పాటు అన్ని ప్రభుత్వ సేవలు పొందవచ్చు అని ఆప్యాయతకు బ్రాండ్ అంబాసిడర్ గా పలకరిస్తూ తెలిపారు. విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని నానికి తిరువూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసు కు పోలింగ్ బూత్ లోకి అడుగుపెట్టిన తర్వాత ఈవీఎంలలో రెండవ నెంబరు గడిలో ఉన్న ఫ్యాన్ గుర్తుకే తమ పవిత్రమైన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రెండు ఓట్లకు రెండు ఈవీఎంలలో రెండుసార్లు రెండు ఫ్యాన్ గుర్తులపై వేలు నొక్కాలని చెప్పారు . ఇప్పుడు ఇచ్చే పథకాలు ఇంకా ఉన్నతంగా అందుతాయి అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుపతిరావు కట్టా ప్రసాద్ మల్లయ్య కే వెంకటేశ్వరరావు జీతీయ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండపర్వ గ్రామంలో టిడిపి ప్రచారం



**విస్సన్నపేట,మే 9 (వార్తాప్రభ) :** చెరువులలో ఉపాధి హామీ పనులు నిర్వహించే కూలీల వద్దకు టిడిపి శ్రేణులు వెళ్లి డెమో ఈవీఎం ప్రచారంతో సూర్యోదయం వేళలో వెళ్ళటం జరిగింది. విజయవాడ టిడిపి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాగ్ (చిన్ని) కు తిరువూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావుకు పోలింగ్ బూతులలో ఒకటవ నెంబర్ గడిలో ఉన్న సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా వారికి డెమో ఈవీఎంల ద్వారా రెండు చెరువులలో పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మట్ట వేణుగోపాలరావు, శ్రీ శ్రీ ఆర్ పి టిడిపి నాయకులు సానుభూతిపరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లాడి రామారావు ట్రస్టు ద్వారా మత్స్యకార పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తాం





**కాకినాడ,మే 9 (వార్తాప్రభ) :** మల్లాడి రామారావు ట్రస్టు ద్వారా మత్స్యకార పేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సాయం చేయడమే మల్లాడి ట్రస్టు ధ్యేయం అని ట్రస్టు వ్యవస్థాపకులు మల్లాడి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. జగన్నాథపురం తన నివాసములో రాజేంద్రప్రసాద్ పాత్రికేయులతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశీస్సులు, పుదుచ్చేరి మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు దీవెనలతో రాబోయే విద్యా సంవత్సరం నుండి కాకినాడ అర్బన్, రూరల్ లో మెరిట్ కలిగిన పేద విద్యార్థులకు ప్రతీ ఏటా మల్లాడి రామారావు ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం చేయడానికి నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువు మధ్యలో ఆగిపోకుండా పేదవారిని ఉన్నత స్థాయికి తీసుకొని రావాలనే సదుద్దేశమే ట్రస్టు ధ్యేయం అని రాజేంద్రప్రసాద్ అన్నారు.

# యాదవ విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలకు ఎదగాలి..

● విద్య ద్వారా అనుకున్న ఆశయాలు సాధించవచ్చు

● టి.డి.పి. నాయకులు రొండి కృష్ణ యాదవ్



**మచిలీపట్నం,మే 9 (వార్తాప్రభ) :** అందరితో బాటు యాదవ విద్యార్థులు కూడా విద్యారంగంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, టి.డి.పి. పార్టీ నాయకులు రొండి కృష్ణ యాదవ్ అన్నారు. విద్యకు పేదరికం అడ్డురారాదని, దయగల దాతలు చదువుకునే వారిని ఎల్లప్పుడూ ప్రోత్సహించాలని అన్నారు. అత్యున్నత ప్రతిభతో రాణిస్తున్న యాదవ విద్యార్థుల సంక్షేమానికి, యాదవులంతా సంఘటితం కావాలన్నారు. విద్య, వైద్యం, ఉచితంగా పొందడం అందరి హక్కు అన్నారు. ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్, పదవ తరగతి ఫలితాల్లో అత్యున్నత ప్రతిభాపాటవాలు కనబరిచిన, పదిమంది విద్యార్థినీ విద్యార్థులకు గొరిపర్తి రాజ్ వెంకటేశ్వర యాదవ్ ప్రోత్సాహక బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. ఆర్థికంగా స్థిరపడిన యాదవులు, పేద విద్యార్థులకు చేయూతనందించి వారి ఉన్నతికి దోహదపడాలన్నారు. మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలాం స్వశక్తితో పైకెదిగి భారతదేశ అత్యున్నత పీఠమైన రాష్ట్రపతి పదవిని అధిరోహించారని, విద్యకు పేదరికం అడ్డు కాకూడదని అన్నారు. ఎందరో మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలన్నారు. ఐఏఎస్ అధికారి రేవు ముత్యాలరాజు అత్యున్నత ప్రతిభతో విద్య ద్వారా ఉన్నత శిఖరాలకు చేరారని, వారి స్వగ్రామానికి ఒకప్పుడు రహదారి సౌకర్యం కూడా లేదని, ఇప్పుడు మచిలీపట్నం నుండి చినగొల్ల పాలెంకి, బస్సు సౌకర్యం కూడా ఏర్పడిందంటే ముత్యాలరాజు కృషి ఫలితమేనని విద్య ద్వారా అనుకున్న ఆశయాలు సాధించవచ్చని అన్నారు. స్థానిక లలిత కన్వెన్షన్ హాల్ నందు గురువారం జరిగిన కార్యక్రమంలో గొరిపర్తి రాజ్ వెంకటేశ్వర యాదవ్ అత్యున్నత ప్రతిభ కనబరిచిన యాదవ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. వారి సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులకు ఏడు గురికి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ముగ్గురికి,మొత్తం పదిమందికి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందించిన గొరిపర్తి రాజ్ వెంకటేశ్వర యాదవ్ అభినందనీయులని, రొండి కృష్ణ యాదవ్ అన్నారు. సేవాగుణం దయాగుణం, దానగుణం, మెండుగా ఉన్న ఇలాంటి దాతల వల్ల విద్యా కుసుమాలు వికసిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాలి మాధవ, బచ్చుల అనిల్, వీర్ల శ్రీ యాదవ్, బిజెపి నాయకులు, గద్దం రాజు, జనసేన పట్టణ అధ్యక్షులు, గొరిపర్తి రాము,పల్లపాటి వెంకట్రావు(చిన బాబు) యాదవసంఘం పట్టణ అధ్యక్షుడు మంగ దొడ్డి శ్రీనివాసరావు, మన్యం వెంకటేశ్వరరావు, దేవన బోయిన వెంకట కృష్ణారావు, వరిపర్తి గోవిందరాజులు, బోయిన రమేష్, గొరిపర్తి గోపాల శేఖర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ఆవుల ఆంజనేయ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా హుషారుగా సత్యప్రభ ప్రచారం

● హారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు





**ప్రత్తిపాడు,మే 9 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వరపుల సత్య ప్రభ రాజా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధాన రహదారులపై తిరుగుతూ ఓటర్లను కలిశారు. ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మే 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై, పార్లమెంట్ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ను గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి తనను, శ్రీనివాస్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎన్ డిఏ కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వయసుకు తగ్గట్టు మాట్లాడు

● రాష్ట్ర కాపు సంఘం నేత అడ్డాల



**నరసాపురం,మే 9 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వయసుకు తగినట్లు మాట్లాడితే మంచిదని రాష్ట్ర కాపు సంఘం నేత అడ్డాల బాబ్జి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ అంటే జనసేన అని , జనసేన అంటే పవన్ కళ్యాణ్ అని పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఎవరు అడ్డుకోలేరని బాబ్జి చెప్పారు. ధన సంపాదన గురించో, పదవులను ఆశించో పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టలేదన్నారు. సమాజంలోని బడుగు, బలహీన అట్టడుగు వర్గాల ప్రజల ఆవేదన నుండి ఆవిర్భవించిందే జనసేన పార్టీ అని ఆయన వెల్లడించారు. ఒక సమయంలో కాపులకు ప్రవేశం లేదంటూ తన ఇంటి వద్ద బోర్డు పెట్టిన ముద్రగడ పద్మనాభం కాపు సామాజిక వర్గానికి ఏం చేశారు చెప్పాలంటూ ఆయన నిలదీశారు. చంద్రబాబు నాయుడు కాపులకు అన్యాయం చేశారంటూ ముద్రగడ గుండెల బాదుకోవడం మానుకోవాలని అడ్డాల హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాపు సామాజిక వర్గానికి చేసిన మేలు ఏంటో ముద్రగడ చెబితే మంచిదన్నారు. ముద్రగడ పద్మనాభం మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నారని బాబ్జి ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీకు ఎంత ఇచ్చాడు నువ్వు ఎంతకు అమ్ముడుపోయావో ప్రజలందరికీ తెలుసునని ఆయన అన్నారు. పవన్ కళ్యాణ్ విజయాన్ని ఆపాలని చూడటం అరచేతిని అడ్డంపెట్టి సూర్యకాంతిని ఆపాలని అనుకోవడమేనని బాబ్జి చెప్పారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ లక్ష ఓట్ల మెజార్టీతో విజయకేతనం ఎగరవేస్తారని ఆయన అన్నారు. ముద్రగడ పద్మనాభం పిచ్చి కేకల వల్ల గడ్డి పరక కూడా కదలదు అన్నారు. ముద్రగడ నీకు దమ్ము ధైర్యం నీతి ఉంటే కాపు సామాజిక వర్గానికి నువ్వు చేసిన మేలు, మంచి వివరించాలని బాబ్జి సవాలు విసిరారు. రాష్ట్రంలో టిడిపి, జనసేన, భారతీయ జనతా పార్టీల కూటమి విజయం తథ్యం అని ఆయన అన్నారు.

# రేపు కేంద్రమంత్రి రామదాస్ అత్వలా ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు-పేరం శివ నాగేశ్వరరావు

**విజయవాడ,మే 9 (వార్తాప్రభ) :** కేంద్ర మంత్రులు సామాజిక న్యాయశాఖ మంత్రి రామదాసు అత్వలా ఎన్టీఆర్ జిల్లా ఎన్నికల ప్రచారం నిమిత్తం ఈ నెల 11వ తేదీన విజయవాడ రానున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వల్ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి గురువారం ప్రకటనలో తెలిపారు. మంత్రి రామదాస్ అత్వలా ముంబై నుంచి బయలుదేరి హైదరాబాదు మీదుగా గన్నవరం విమానాశ్రయం చేరుకొని అక్కడి నుంచి నేరుగా హెరిటల్ ఐలాపురం గాంధీనగర్ విజయవాడ కు చేరుకుంటారని తెలిపారు. 11వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటకి ప్రెస్ కాన్ఫరెన్స్ ఉంటుందని తెలియజేశారు. మీడియా మిత్రులు సమావేశానికి హాజరు కావలసిందిగా కోరారు. ప్రెస్ కాన్ఫరెన్స్ అనంతరం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అత్వాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు అంబేద్కర్ అభిమాన సంఘాలతో సమావేశమై పార్టీ కార్యచరణ తదితర అంశాలపై చర్చిస్తారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పేరం శివ నాగేశ్వరావు కోరారు.

# స్వేచ్ఛస్వాతంత్ర్యాల కోసం రాక్షస ప్రభుత్వాన్ని పారదోలండి

● అరాచక సర్కారును సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోండి

● కురగల్లు రచ్చబండ సభలో నారా భువనేశ్వరి పిలుపు



**మంగళగిరి,మే 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎవరూ భయపడుతూ బతకకూడదు, గత అయిదేళ్లుగా వేధించిన వైసిపి రాక్షప్రభుత్వానికి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని శ్రీమతి నారా భువనేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం కురగల్లులో తనయుడు లోకేష్ తో కలసి రచ్చబండ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.... టిడిపి అధినేత చంద్రబాబునాయుడును 53రోజులు జైలులో పెట్టినపుడు మహిళలంతా నాకు అండగా నిలిచారు. వారి స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా నిజం గెలవాలి కార్యక్రమాన్ని నిర్వహించాను. గత అయిదేళ్లుగా అరాచక ప్రభుత్వం ప్రజలను ఎన్నో అవస్థలు పెట్టింది, స్వేచ్ఛ,స్వాతంత్యాలు ఓటుతోనే వస్తాయి, అందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోవాలి. గత అయిదేళ్లుగా ఎంతోమంది కార్యకర్తలు తమ జీవితాన్ని త్యాగం చేశారు, ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడారు, కొందరు నాయకులు వెళ్లిపోయినా కేడర్ వెన్నంటి మమ్మల్ని ముందుకు నడిపించారు, వారి కష్టాన్ని మర్చిపోం, వారందరినీ కన్నబిడ్డల్లా చూసుకునే బాధ్యత నాది. ముఖ్యమంత్రి అంటే కేవలం బటన్ నొక్కడమే కాదు, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలి. రాష్ట్రవిభజన తర్వాత ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమించారు. ఇప్పటి పరిస్థితుల్లో కుటుంబానికి తండ్రిలా రాష్ట్రాన్ని ముందుకు నడిపించే నాయకుడు కావాలి. మీ ఓటుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం, రాబోయే ఎన్నికల్లో మంగళగిరిలో పోటీచేస్తున్న లోకేష్ ను స్థానిక ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భువనేశ్వరి కోరారు.

# 8వ డివిజన్ లో కొండబాబు ప్రచారం



**కాకినాడ,మే 9 (వార్తాప్రభ) :** కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కొండబాబు గురువారం స్థానిక 8వ డివిజన్ నందు పర్యటించి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాకినాడ నగర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను, గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతా శ్రీనివాసరావు,సంగిశెట్టి అశోక్, డివిజన్ నాయకులు శీకోటి అప్పలకొండ, బోనేపల్లి శ్రీనివాస్, శీకోటి చక్రరావు, బదే సత్యారావు, చొక్కా బాబురావు,తాళ్లూరి కామేష్, శీలం శ్రీనివాస్, పప్పు సూర్యనారాయణ, నక్కా మణికంఠ,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# ఎస్విసిఈ స్టాండర్డ్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



**తిరుపతి,మే 9 (వార్తాప్రభ) :** స్థానిక కరకంబాడి మార్గంలో ఉన్న ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారి సౌజన్యంతో కళాశాల స్టాండర్డ్స్ క్లబ్ సభ్యులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. నేటి విద్యార్థులకు క్వాలిటీ స్టాండర్డ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఈ అంశంపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో దాదాపు 85 మంది విద్యార్థులు పాల్గొనగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందించారు. ఈ సమావేశంలో విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, ఎస్విఈసి ప్రిన్సిపల్ డాక్టర్ సి. చంద్రశేఖర్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీనివాసులు రెడ్డి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చదువు తోపాటు క్వాలిటీ స్టాండర్డ్స్ అంశాలలో సంపూర్ణ అవగాహన కలిగి ఉండటం ఎంతో ఉపయోగమని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా దీప, గుణశేఖర్ రెడ్డిలు వ్యవహరించారు.

# అప్పన్న అన్నదాన పథకానికి నాలుగు లక్షల విరాళం

● చందనోత్సవం సందర్భంగా అక్షయ ఆసుపత్రి విరాళం ● దాతల సహకారం ప్రశంసనీయం: కమిషనర్ సత్యనారాయణ



**సింహచలం,మే 9 (వార్తాప్రభ) :** సింహచలం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహ స్వామి చందనోత్సవం సందర్భంగా నగరంలోని రైల్వే న్యూకాలనీకి చెందిన అక్షయ ఆసుపత్రి నాలుగు లక్షలు విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన మొత్తాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణకు చెక్కు రూపంలో దాతలు అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి వినియోగించాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధిలో దాతల సహకారం అత్యంత ప్రశంసనీయమన్నారు. ఎంతో మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆలయాలకు విరాళాలు అందజేస్తున్నారన్నారు. సింహచలం దేవస్థానంలో పలు దేవాలయల్లో భక్తుల సంఖ్యకు తగ్గట్లుగా నిత్య అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అదనపు కమిషనర్ కె.రామచంద్రమోహన్, ఆలయ ఈవో సింగాల శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొనగా సమన్వయకర్తగా ఆలయ ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీను బాబు వ్యవహరించారు. ఈ సందర్భంగా దాతలకు చందనోత్సవ రోజున స్వామి నిజరూప దర్శనం భాగ్యం కల్పిస్తున్నట్లు గంట్ల శ్రీనుబాబు చెప్పారు. సింహగిరి పై గురువారం సాము గరిడీల కోలాహలం నెలకొంది.

# జనసేనలో చేరిన వాలంటీర్లు



**కాకినాడ రూరల్,మే 9 (వార్తాప్రభ) :** 49వ వార్డు జనసేన పార్టీ నాయకులు పాలిక రమణ, పాలిక వీర భద్రం ఆధ్వర్యంలో 49వ వార్డు కొత్త గైగోలు పాడు ప్రాంతానికి చెందిన వైసీపీ వాలంటీర్లు పాలిక రమేష్ సతీమణి వాలంటీరు దుర్గ వైసీపీ పార్టీకి చెందిన 250 మంది పెద్దలు, మహిళలు, యువకులు ఆపార్టీకి రాజీనామాలు చేసి నేడు గంగరాజు నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) సమక్షంలో జనసేనలో చేరారు. వారందరికీ నానాజీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## కె.పి.హెచ్.పి.కాలనీలో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం...

- కేంద్రంలో కొనసాగుతున్న రాహుల్ గాంధీ హవా... గాలి బాలాజీ



**కూకట్ పల్లి మే 9 (వార్తాప్రభ):**పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం లోని కెపిహెచ్బి కాలనీ డివిజన్లో కాంగ్రెస్ శ్రేణులు ప్రతిరోజు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పండి రమేష్ ఆదేశానుసారంకెపిహెచ్బి కాలనీ లోని 9పేస్,ఎస్ ఎస్ కాలనీ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజలకు తెలియపరుస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సెక్రెటరీ గాలి బాలాజీ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని రాహుల్ గాంధీ హవా కేంద్రంలో కొనసాగుతోన్దని చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కాలనీవాసులను అభ్యర్థించారు. రాహుల్ గాంధీని, మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. సీనియర్ నేత కొప్పిశెట్టి దినేష్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల ఆదరణ చూసి రాబోయే రోజుల్లో ఇండియా కూటమి కచ్చితంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలు ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రాజు,బచ్చు రాజు,వరబాబ్జి, పి.ఆర్ నాయుడు, రాజేష్,సుబ్బు, వనజ, సంధ్య, వీణ, సరోజ, వరలక్ష్మి, రేణుక, లతారాణి, శోభ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## కే.పీ.హెచ్.పి. కాలనీలో భారీగా నోట్ల కట్టలు పట్టివేత.

### – 53 లక్షలు పట్టుకున్న కె.పి.హెచ్.పి. కాలనీ,సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు



**కూకట్ పల్లి మే 9 (వార్తాప్రభ):**కేపీహెచ్బీ కాలనీలో వాహనాలు తనిఖీ చేస్తుండగా భారీగా నోట్ల కట్టలు పట్టుబడ్డాయి. దాదాపు 53 లక్షల 35 వేల 700 రూపాయలను కెపిహెచ్బి కాలనీ,సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం కెపి హెచ్బి కాలనీపోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా కూకట్ పల్లి లోని వసంత్ నగర్ బస్ స్టాప్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానాస్పదంగా రెండు హీరో ప్యాషన్ ప్రో బైక్‌లు టీఎస్08 ఎఫ్ వై 5401, టీఎస్ 08 ఎఫ్ వై 5402 పై వచ్చిన వ్యక్తులను పట్టుకుని వారిని సోదా చేయగా అందులో ఒకరి వద్ద గల బ్లాక్ కలర్ కాలేజీ బ్యాగ్ లో దాదాపు 53,35,700/రూపాయలు లభ్యమయ్యాయి. నిందితులితలతో పాటు రెండు బైకులను, నగదును స్వాధీనం చేసుకున్నారు. కాగా దొరికిన డబ్బు పోలీసులు హవాలా డబ్బుగా అనుమానిస్తున్నారు. గౌరీ శంకర్ రియల్ ఎస్టేట్ సంస్థ లో సేల్స్ మేనేజర్ గా పనిచేస్తున్న నాగరాజు, అకౌంటెంట్ గా పనిచేస్తున్న ముసల నాయుడు అనే ఇద్దరు వ్యక్తులు వారి యజమాని గౌరీ శంకర్ ఆదేశాల మేరకు బహదూర్‌పురా లో ఒక వ్యక్తి నుండి 53,35,700/ మొత్తాన్ని తీసుకుని కూకట్ పల్లి లోని వసంత్ నగర్ లో గౌరీ శంకర్ రియల్ ఎస్టేట్ కు చెరవేస్తున్న క్రమంలో పోలీసులు ఆ డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వేర్వేరు బైక్ లను ఉపయోగిస్తూ,ఎవరికి అనుమానం రాకుండా కాలేజ్ విద్యార్థులు ఉపయోగించే షోల్డర్ బ్యాగ్ లో డబ్బును అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు

## కాసాని జ్ఞానేశ్వర్ విజయం కోసం బాలింగ్ గౌతమ్ గౌడ్ విస్తుత ప్రచారం

**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**చేవెళ్ల పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకై ఎమ్మెల్యే అరెకెపుడి గాంధీ ఆదేశాల మేరకు గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హాఫీజ్ పేట్ 109 డివిజన్ లో గల అంబేద్కర్ నగర్,జేనప్రియా నగర్ లో డివిజన్ ఇన్చార్జి బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,హరీష్ , లక్ష్మారెడ్డి,కె.వెంకటేష్ గౌడ్,కె.శ్రీనివాస్ గౌడ్,మల్లా రెడ్డి , ఎన్.షేకర్ గౌడ్,ఎన్.రామకృష్ణ గౌడ్,మనోహర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్,పవన్ గౌడ్,మనోహర్ గౌడ్,సయ్యద్ సాదిక్,కంది జ్ఞానేశ్వర్,షబానా జమ్మర్,సాబెర్,సుదీష్, భాస్కర్ గౌడ్, బాబు గౌడ్,జనార్దన్ గౌడ్,బాబు మోహన్ మల్లేష్,దాస్,భగత్,శ్రవణ్,రోహిత్ ముదిరాజ్,అమ్జత్ ఖాన్,బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు,ఉద్యమకారులు,బీ.ఆర్.ఎస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేస్తాడు

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముత్తినెని సోమేశ్వర రావు



**తొర్రూరు:–మే 9(వార్తా ప్రభ)** కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే ప్రమాదం ఉందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వర రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలలో విలుకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమేశ్వర రావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని, బిజెపి పార్టీకి ఓటు వేస్తే భారత రాజ్యాంగం సంక్షోభానికి గురి అయ్యే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే రాజ్యాంగంలో ఉన్న రిజర్వేషన్లను రద్దుచేసి మనుధర్మ రాజ్యాంగాన్ని అమలు చేసే ప్రమాదం పొంచి ఉన్నదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్యంలో ఆయుధంగా ఉన్న ఓటు హక్కును రద్దు చేస్తారని తెలిపారు. కావున నరేంద్ర మోడీ కబంధ హస్తాల నుండి దేశ భవిష్యత్తును కాపాడాలంటే రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా, కడియం కావ్య మెజార్టీ కోసం పనిచే యాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ దేశాన్ని విచిన్నం చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ మనుషుల్ని కులాలుగా మతాలుగా ప్రాంతాలుగా విడదీసి రాక్షస పాలన కొనసాగిస్తున్నాడన్నారు. నరేంద్ర మోడీ దేశాన్ని ఆదాని అంబానీలకు అమ్మకానికి పెడ్తున్నాడు అని దళితులు, పేదలు, క్రిస్టియన్ లు, ముస్లింలు, మహిళలు అంటే గిట్టదు అని, ఇలాంటి బిజెపి పార్టీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి మన రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలని ముత్తినేని సోమేశ్వర రావు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాహుల్ గాంధీ మాత్రమే భారతదేశాన్ని ప్రగతి బాటలో ముందుకు నడుపుతారు అని, బి.ఆర్ అంబేద్కర్ శక్తి ఏంటో మనం చూపించాలి అని, మీ ఇంటి ఆడ బిడ్డ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన కడియం కవ్యను ఆశీర్వదించాలని ముత్తీనేని సోమేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోటగిరి సుదర్శన్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ రాజు బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నలమస సమ్మయ్యా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పాదయాత్రలో భారీ జనసంద్రం.

- కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్న నేతలు,పార్టీ శ్రేణులు



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ సిద్దిక్ నగర్ లో పెద్ద ఎత్తున కార్యకర్తలు,నాయకులు,ప్రజలతో పాదయాత్ర చేసిన కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో,చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డా. గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి చేతుల మీదుగా కొండాపూర్ డివిజన్ సిద్ధిక్ నగర్ లో ఏర్పాటు చేసిన సభలో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల నుండి భారీ ఎత్తున నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చారీ,సాగర్ చౌదరి,హినాయత్, రాము,కుమార్,విజయ్,



అమీర్,అంజన్న,అడ్వకేట్ కృష్ణవేణి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. అనంతరం బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీలోనికి చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులతో,కార్యకర్తలతో, ప్రజలతో అంజయ్య నగర్ మెయిన్ నుండి సిద్దిక్ నగర్ మసీదు కూడలి వరకు భారీ జన సందోహంతో పాదయాత్ర చెయ్యటం జరిగింది. ఈ సందర్బంగా కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ,చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయంమని,మన కాంగ్రెస్ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి లక్ష మెజారిటీతో గెలిచి,ప్రజా సేవలో ముందుకు దూసుకొని వెళ్తాడని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇస్తామని,అంతేకాకుండా కొండాపూర్ డివిజన్ నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చే దిశగా,లక్ష్యంతో పని చేస్తున్నామని కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలియజేశారు. కొండాపూర్ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులు,కొత్తగా చేరిన నాయకులతో కలసి, కష్టపడి పని చేసి,మన ప్రియతమ నేత,నాయకుడు డా.గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించి,కొండాపూర్ డివిజన్ లో కృతజ్ఞత సభ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,టీ. కృష్ణ, పిసీసీ స్పోక్ పర్సన్ వేణు గోపాల్ రెడ్డి,సాజీద్ భాయ్, అఖిల్ పటేల్,ఆదిల్ పటేల్, కాలే బసవరాజు,నందు,లక్ష్మి బాయ్,ఫరూక్ ఖాన్,యన్ రూప రెడ్డి,రక్తపు జంగం గౌడ్, హిమమ్,విక్రమ్,వెంకట్ రెడ్డి, హనుమంతు,గోపాల్ గౌడ్, రవి యాదవ్,వినోద్,గణేష్, యాదయ్య గౌడ్,అనిల్,శ్రీను,చిన్న యాదవ్,గాలి రెడ్డి, సంగీత్,సాయి,ఎస్ రాము, జనార్దన్,సాగర్ చౌదరి,సదర్ సాయి కుమార్,విజయ్ కుమార్,అడ్వకేట్ కృష్ణవేణి, పూజ,సయ్యద్ ఉస్మాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత చూపు బిఆర్ఎస్ వైపే

### –శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ)**:కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ కి చెందిన సీనియర్ నాయకుడు జుబేర్ మరియు వారి మిత్ర బృందం ఇటీవల కాంగ్రెస్ పార్టీ లో చేరగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు గువ్వల రమేష్ ఆధ్వర్యంలో తిరిగి స్వంత గూటికి బీఆర్ఎస్ పార్టీలోకి రాగ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ యువత చూపు బీఆర్ఎస్ వైపు అని,కాంగ్రెస్ పార్టీ వారు బూటకపు హామీలు,అమలు కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చారు అని,పక్క పార్టీల వారిని పార్టీ లో చేర్చుకుంటు పైశాచిక ఆనందం పొందుతున్నారు అని,ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మభ్య పెట్టి ప్రలోబాలకు గురి చేస్తూ పార్టీలో చేర్చుకోవడం తప్ప ప్రజలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితోలో కాంగ్రెస్ పార్టీ దిగజారింది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. నిఖార్సయిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎవరు పార్టీ ని వదిలి వెళ్లరు అని,బీఆర్ఎస్ పార్టీ సముద్రంలాంటిది అని,శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని,రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఎంపీ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు,పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని ,యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని,కంటికి రెప్పలా చూసుకుంటాను అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరు బీఆర్ ఎస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని,బీఆర్ ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు,అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడలని గాంధీ గారు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సైనికుడిగా పనిచేయాలని,బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు,అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని,ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లోకి చేరిన నాయకులు జుబేర్, అంజద్,అజీ,ఇర్ఫాన్,శభజ్, ప్రవీణ్,ఉదయ్,శమిర్,గౌస్, ఇంతియాజ్,నజీర్, శ్రీనివాస్,రియాజ్, బషీర్,అక్బర్,రహీం,సాయి,శివ ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేసింది కేసీఆర్ ఒక్కరే.

- శాసనసభ్యులు అరికపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,మే 9 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని కోడికూర చిట్టి గారే హోటల్ కుంకుమ బంకెట్ హాల్ లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అద్వర్యంలో నిర్వహించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల ఆత్మీయ సమావేశంలో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,హాఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మరియు పాస్టర్ల తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి పూర్తి స్థాయి మద్దతు తెలియచేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నా ఆన్నారు. రాబోయే ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. క్రైస్తవ సమాజం కోసం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని,క్రైస్తవుల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడినారు అని,క్రిస్మస్ వేడుకలలో భాగంగా బట్టల పంపిణీ చేపట్టడం జరిగినదని,అన్ని మతాల వారిని ఆదరిస్తూ అందరి అభిమానాలను చూరగొంటూ రాష్ట్రంలోని అన్ని మతస్థుల సంక్షేమం కోసం కృషి చేసింది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని,పేద ప్రజలకు ఒక తండ్రిగా ఒక పెద్ద అన్నగా కేసీఆర్ అండగా నిలిచేవారు అని,ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించండి

- పర్వత సతీష్ కుమార్





**కూకట్ పల్లి, మే 9(వార్తాప్రభ):**బీసీ వాట కోసం ఒక బీసీ నాయకుడికి ఓటు వేసి గెలిపించవలసిందిగా 400 కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్టు వంటి బీసీ బిడ్డ పర్వత సతీష్ కుమార్ బీసీలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి బిసిబిడ్డ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో నిలబడ్డటువంటి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి కారు గుర్తుకు ఓటు వేయవలసిందిగా కోరడం జరిగింది బుధవారం వెంకటేశ్వర్ నగర్ లోని పీజేఆర్ ఫంక్షన్ హాల్ కు ముఖ్య అతిథిగా కాసాని జ్ఞానేశ్వర్ తనయుడు కాసాని వీరేశం విచ్చేసి మున్నూరు కాపులంతా కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షులు సంజీవరెడ్డి,నిజాంపేట చంద్రగిరి సతీష్, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఉన్నటువంటి మున్నూరు కాపు డివిజన్ అధ్యక్షులు పంతుల మల్లయ్య పటేల్, వివేకానంద నగర్ డివిజన్ పోగుల బిక్షపతి పటేల్, హైదర్నగర్ డివిజన్ శెట్టి సత్యనారాయణ పటేల్, మియాపూర్ డివిజన్ సిగిరి ప్రసాద్, చందానగర్ డివిజన్ రవీందర్,పటేల్,బత్తుల రామ నరసయ్య, ఆది సంజీవ, భక్తుల హరి తోట వేణు,వాసం జితేందర్ తదితరులు పాల్గొని మహిళలు తెలంగాణ మున్నూరు కాపు మ్యాక్స్ సొసైటీ డైరెక్టర్ పర్వత సంధ్యారాణి, పంతుల మామ, వడాల మంజుల, ఆది సరిత తదితరులు పాల్గొని కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు తామంతా ఏకతాటిపై పనిచేస్తామని అదేవిధంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న బీసీ సోదరి సోదరులు అందరు కూడా బిఆర్ఎస్ గెలుపు కొరకు సహకరించాలని కోరారు.

## హస్తం గుర్తుపై ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి- గాలి బాలాజీ.



**కూకట్ పల్లి, మే 9 (వార్తాప్రభ):**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డి విజయానికై కెపిహెచ్బి డివిజన్ 114 నాయకులు ధర్మారెడ్డి కాలనీ రైతు బజార్ వెనుక గడప గడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కెపిహెచ్బి డివిజన్ 114 ఎన్నికల ఇంచార్జ్ గాలి బాలాజీ పర్యవేక్షణలో 114 డివిజన్ అధ్యక్షుడు టి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి,డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత,పొదుగు అప్పారావు,ఫణింద్ర,పి అర్ నాయుడు, మైఖేల్, కిరణ్, నితీష్, బచ్చు మల్లి, అరవింద,సుందరి, ప్రణిత తదితరులు పాల్గున్నారు.

## జన్మదిన రోజున విరాళంగా కుట్టుమిషన్లు అందజేత

**కోరుట్ల మే 9 (వార్తాప్రభ)::** పట్టణంలోని 15వ వార్డు కౌన్సిలర్ ఆడేపు కమల- మధు దంపతుల కుమార్తె ఆడెపు రశ్మిత పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల కోటి నవదుర్గ మహిళ లయన్స్ క్లబ్, జామితే ఇస్లాం హింద్ మహిళా విభాగంద్వారా కౌన్సిలర్ ఆడేపు కమల్ –మధులు ఉచిత కుట్టు మిషన్లు హాజీపురా లోని కుట్టు మిషన్ కేంద్రానికి విరాళంగా అందజేశారు..

# ఎడిటోరియల్

## వైసీపీకి భారీ మైనస్ గా మారిన ముద్రగడ?

బాధ్యతను అప్పగించినప్పుడు జాగ్రత్తగా దాన్ని నిర్వర్తించాలి. అంతే తప్పించి అత్యుత్సాహానికి గురైతే మొదటికే మోసం వస్తుంది. ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో ముద్రగడ పద్మనాభం పరిస్థితి ఇదే తీరులో ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కులం.. కులం అంటూ కులాన్ని మాత్రమే ప్రస్తావిస్తూ రాజకీయాలు చేసేందుకు తెగ ఆసక్తిని ప్రదర్శించే ముద్రగడ.. అన్నీగీతల్ని చెరిపేస్తూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఉద్దేశిస్తూ చేస్తున్న వ్యాఖ్యలు సంచలనంగా మారుతున్నాయి.మరోవైపు.. ముద్రగడ విషయంలో పవన్ ఆచితూచి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మొన్నటికి మొన్న ముద్రగడ కుమార్తె.. అల్లుడు పార్టీలో చేరేందుకు వచ్చినప్పుడు సున్నితంగా వారించటం.. తర్వాతి రోజుల్లో వారిని పార్టీలో చేర్చుకుంటామని చెప్పటమే కాదు.. ఆ సందర్భంగా ముద్రగడ మీద పల్లెత్తు మాట అనకుండా అంతులేని సహనాన్ని ప్రదర్శించారు. ఆయన పెద్దరికాన్ని ప్రస్తావిస్తూ ఆయనపై తనకున్న గౌరవాభిమానాల్ని ప్రదర్శించారు. ఆయన్ను ఇంటికి వెళ్లి మరీ కలుస్తానని చెప్పిన పవన్.. ఆయన తనను అనే మాటల్ని తాను పెద్దగా తీసుకోనంటూ.. ఇంట్లో పెద్దోళ్లు ఒక మాట అంటే భరించలేమా? అంటూ ఆయన మీద తనకున్న అభిమానాన్ని ప్రదర్శించారు.ముద్రగడతో పోలిస్తే పవన్ వయసులోనే కాదు.. రాజకీయ అనుభవంలోనూ చిన్నోడు. అయినప్పటికీ.. ముద్రగడతో పోలిస్తే మరెంతో విశాల హృదయంతో ఆలోచిస్తానన్నట్లుగా పవన్ తీరు ఉంటోంది. తాను పవన్ ను ఎన్నేసి మాటలు అంటున్నా.. తన విషయంలో ఏ మాత్రం తొందరపాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్న పవన్ తీరును పట్టించుకోకుండా మరింత ఆగ్రహాన్ని ఆయనపై ప్రదర్శిస్తూ చేస్తున్న వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలంగా మారతాయంటున్నారు. కులం ఓట్లను టార్గెట్ చేసే క్రమంలో తాను మాత్రమే కాపులకు పెద్దగా తనను తాను ఊహించుకుంటున్న ముద్రగడ.. మిగిలిన వారి మనోభావాల్ని పట్టించుకోకుండా పవన్ ను ఉద్దేశిస్తూ చేస్తున్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.ముద్రగడ నోటికి తాళం వేయాల్సిందిగా కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు అభిప్రాయ పడుతున్నారు. ముద్రగడ వ్యాఖ్యలపై రాజకీయంగా పెను దుమారంగా మారటం.. పవన్ కు సానుకూలంగా మారుతున్నట్లుగా అంచనా వేస్తున్నారు. ఇప్పటికైనా ముద్రగడ మాటల దూకుడుకు బ్రేకులు వేయకుంటే మొదటికే మోసం రావటం ఖాయమంటున్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలు ఏ మాత్రం మంచివి కావు. కానీ.. ఆ విషయాన్ని పక్కన పెట్టేసిన ముద్రగడ ఇప్పటివరకు ఆయన్ను మాత్రమే టార్గెట్ చేసేవారు. ఇప్పుడు పవన్ తల్లిదండ్రుల్ని సైతం నోటికి వచ్చినట్లుగా మాట్లాడటమే కాదు.. స్వచ్ఛమైన కాపులం అంటూ చేస్తున్న వ్యాఖ్యలు వికారంగా మారాయంటున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న వేళలో.. ముద్రగడ మాటల హోరు అధికార పార్టీకి నష్టం చేకూరుస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ విషయంలో వైసీపీ అలెర్ట్ కావటం మంచిదంటున్నారు. మరేం జరుగుతుందో చూడాలి.

## 37వ డివిజన్ టిడిపి అధ్యక్షులు పిళ్లా సుదర్శన్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ రోడ్ షోకు తరలి వెళ్లిన తెలుగుదేశం శ్రేణులు

- ఆనాటి తెదేపా ఆవిర్భావ సభల్లో దివంగత ఎన్టీఆర్ ధరించిన ఖాకీ డ్రస్సులో పిళ్లా సుదర్శన అడుగులు...



**విజయవాడ పశ్చిమ మే 9: (వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రోడ్ షోకు 37వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పిళ్లా సుదర్శన్ ఆధ్వర్యంలో వందలాదిగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఐతే ఆనాడు తెదేపా ఆవిర్భావ సభల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ధరించిన ఖాకీ డ్రస్సులో సుదర్శన అడుగులు ముందుకు కదిలాయి. ఈ సందర్భంగా పిళ్లా సుదర్శన్ మాట్లాడుతూ 1982లో స్వర్గీయ ఎన్టీఆర్ ఎన్టీ రామారావు కాఖీడ్రెస్ తో 9 నెలలు పాటు ప్రచారం చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని చెప్పారు. అదే స్ఫూర్తితో తాను కూడా మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యంతో కాఖీ డ్రెస్ ధరించి ప్రజల్లో నిరంతరం ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని సుదర్శన్ చెప్పారు. విజయవాడ ఎంపీగా కేసినేని శివనాద్ (చిన్ని), విజయవాడ పశ్చిమ బిజెపి అభ్యర్థి వై. సుజనా చౌదరికి అఖండ విజయం చేకూర్చాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు . ఈ ఎన్నికల్లో జగన్ ఇంటికి వెళ్ళడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 37 వ డివిజన్ తెలుగుదేశం కార్యదర్శి అమరా గోపాలకృష్ణ ,తెలుగుదేశం నాయకులు అల్లాడ మురళి, అడ్డూరి లక్ష్మణ, మువ్వల జయరాం, కపిలవాయి హరినాథ్, 37 డివిజన్ తెలుగు మహిళ అధ్యక్షురాలు మెండి జ్యోతి, యూనిట్ ఇన్చార్జి అడ్డూరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,



**జవహార్ నగర్,మే,9:(వార్తా ప్రభ)**మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగాజవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలో కాంగ్రెస్ నాయకులతో కలిసి గడపగడపకు ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, ఇంటింటి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ పట్నం సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి అధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ కుమార్, శ్రీమన్నారాయణ, లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, మహిళ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో, విజయవాడ లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల అందరికీ విజయాన్ని ఆకాంక్షిస్తూ....

## బీజేపీ నాయకులు పోతిన వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు గెలుపు కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న సీనియర్ బీజేపీ నాయకుడు పోతిన వెంకటేశ్వరరావు సారధ్యంలో గుర్తింపు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఎమ్ పి కేశినేని శివనాథ్ (చిన్ని) పశ్చిమ నియోజకవర్గ జనసేన మరియు టిడిపి బలపరిచిన కూటమి బిజెపి అభ్యర్థి యలమంచిలి సుజన చౌదరి విజయం సాధించాలని విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం కింద ఘాట్ రోడ్డు వద్ద కామదేను అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా పోతిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో విజయవాడలో అత్యంత అద్భుతమైన మూడు ఫ్లై ఓవర్లు నిర్మాణం జరిగిందని, ఏ రాష్ట్రాలైనా అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంతో పాటు ఆ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఉండాలని అప్పుడే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని మన ఆంధ్ర రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకారం పూర్తిగా ఉంటుందన్నారు. మన విజయవాడతో పాటు మన నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే ఆంధ్రప్రదేశ్ నుంచి ఢిల్లీ వరకు రాజకీయాల్లో అనుభవం ఉన్న వ్యక్తి మాజీ కేంద్రంమంత్రివర్యులు సుజనచౌదరి టిడిపి జనసేన బిజెపి పార్టీల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా కమలం గుర్తుపై విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికలలో పోటీ చేస్తున్న సుజనా చౌదరి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని అత్యంత మెజార్టీతో గెలవాలని కోరుతూ కామధేను అమ్మవారి దేవస్థానం వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజ కార్యక్రమం చేపట్టడం జరిగిందని సీనియర్ నాయకుడు పోతిన వెంకటేశ్వరరావు అన్నారు. అలాగే విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ని అన్నదమ్ముల సవాళ్లు లో విజయం కేశినేని నే వరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోతిన బేసికంటేశ్వరుడు, పోతిన అచ్యుతరావు, పోతిన అవినాష్, పి రాము, పి హరికృష్ణ, జనసేన నాయకులు అడపా ప్రతాప్, రేఖపల్లి శ్రీను, పి శ్రీకాంత్, బి గిరీష్, ఆర్ కె, టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గున్నారు.

## "నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేస్తా !"

- డాక్టర్ టీ .సేవకుమార్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి



**గుంటూరు టౌన్ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే స్థానిక ప్రజలు భాగస్వామ్యంతో డివిజన్ అభివృద్ధి కమిటీలు ఏర్పాటుచేసి నియోజకవర్గం లోని ప్రతి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టీ. సేవ కుమార్ అన్నారు .ఎన్నికల ప్రచార%శీ% లో భాగంగా నియోజకవర్గంలోని శ్యామల నగర్ ,స్తంభాలగరువు ,మారుతి నగర్ ప్రాంతాలలో గురువారం ముమ్మరంగా పర్యటించారు. తనని గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. తాను నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో వివిధ రంగాల ప్రతినిధులతో డివిజన్ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నిధుల వినియోగంపై పర్యవేక్షణ పారదర్శకత ప్రజాధనం ప్రతి పైసాకు జవాబితారితనం తీసుకువస్తానన్నారు .ప్రతి మూడు నెలలకు ఒకసారి డివిజన్ అభివృద్ధి పనులను నిధుల వినియోగము నివేదికలను బహిరగాపరచడం జరుగుతుందన్నారు . గత 40 సంవత్సరాలుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో నివసిస్తున్న నాకు ఈ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ,పరిష్కార మార్గాలు స్పష్టంగా తెలుసునన్నారు .ఆ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానన్నారు. స్థానికేతర్లు అయినవారు మన నియోజకవర్గంలో పాగా వేయాలని ప్రయత్నిస్తున్నారని, ఓటర్లు వాస్తవాలను గుర్తించి నియోజకవర్గ సమస్యలపై పూర్తి అవగాహన గల ,అందరికీ అందుబాటులో ఉండే తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ టి. సేవ కుమార్ కోరారు. సమాజంలో మార్పు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి మొదలవ్వాలని, ప్రస్తుత ఎన్నికలు ధన బలం, ప్రజాసేవకు మధ్య జరుగుతున్నాయన్నారు. మేధావులు, విజ్ఞులైన ఓటర్లు తననుఆదరించాలని కోరారు .ఎన్నికలలో ప్రజాస్వామ్యాన్ని హేళన చేస్తూ కోట్లాది రూపాయల ధనాన్ని ఖర్చు చేసే పార్టీలను తరిమికొట్టాలన్నారు. మీ విలువైన ఓటును విజిల్ గుర్తుకు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరారు. ప్రచారంలో ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ వ్యవస్థాపకులు పెళ్ళకూరు సురేందర్ రెడ్డి, రమణబాబు ,అశోక్, కనకరాజు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ప్రజా సేవకోసం మార్పు కోసమే పార్టీ పెట్టి రాజకీయాలకు వచ్చారని భావించి మేము మోసపోయాం

- ఆయన రాజకీయాల్లోకి వచ్చినప్పుడు తాను ఒక సాధారణ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న అని 2014 లో చెప్పారు
- జనసేన పార్టీ పెట్టనప్పట నుంచి ఇప్పటి వరకు సుమారు 2వేల కోట్లు ఆస్తులు సంపాదించారు
- జనసేనాని పవన్ కళ్యాణ్ పై పలు ఆరోపణలు సంధించిన పోతిన వెంకట మహేష్



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి )**జనసేనాని పవన్ కళ్యాణ్ పై పలు ఆరోపణలు సంధిస్తూ ఆనాటి తురుగులేని కరుడుగట్టిన జనసేన పార్టీ నాయకులు, నేటి వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ విలేకరుల సమావేశంలో పవన్ కళ్యాణ్ పై ధ్వజమెత్తారు. జనసేన పార్టీ పెట్టినప్పుడు సాధారణ అపార్ట్మెంట్ లో ఉన్న పవన్ కళ్యాణ్ నేడు 2 వేల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా సంపాదించారని పోతిన ప్రశ్నించారు. ఇవన్నీ కూడా ఎలా వచ్చాయో పవన్ చెప్తే ఈ రాష్ట ప్రజలు తెలుసుకుంటున్నారనిపవన్ కళ్యాణ్ ని నమ్ముకున్న తనలాంటి వ్యక్తులను మోసం చేసి వేల కొట్లు సంపాదించారాన్న మాట వాస్తవంమార్పు కోసం,యువతని మా లాంటి బీసీ సోదరులకు పనిచేయాలని చెప్పి పవన్ కళ్యాణ్ చంద్ర బాబు నాయుడు కి ఊడిగం చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని చెప్పి చంద్రబాబు నాయుడు కి ఊడిగం చేస్తున్నారని పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టింది కేవలం వ్యక్తిగత ఆస్తులు సంపాధించుకోవడానికే నని దుయ్యబట్టారు.పవన్ కళ్యాణ్ మంగళ గిరి జనసేన పార్టీ కార్యాలయం పక్కనే 5 ఎకరాలు 3సెంట్ల భూమి కొన్నారు. దాని విలువ 100 కొట్లు అని దాన్ని ఆయన బినామి అయిన నర్రా శ్రీనివాస్ పేరున రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. దీని పై పవన్ కళ్యాణ్ ప్రజలకి సమాధానం చెప్పాలని ఈ డబ్బులు పవన్ కళ్యాణ్ కి ఎలా వచ్చాయ్ దీనిమీద సీఐడీ లో ఫిర్యాదు చేస్తా అలాగే సీబీఐ విచారణ చేయాలని కొరతానన్నారు.2019 లో పవన్ కళ్యాణ్ కి ఎన్నికల కోసం కాపు పెద్దలు , ఎన్ ఆర్ ఐ లు 125కొట్లు ఇచ్చారని ఈ డబ్బులు కర్చు అడిగినందుకే లెక్కలు చెప్పకుండా వారిని బయటికి పంపించి వేశారని ఒక్క చిరంజీవి, రామ్ చరణ్ తప్ప పవన్ కళ్యాణ్ వారి కుటుంబ సభ్యులు 2019 నుంచి 2024వరకు వారి ఆస్తుల వివరాలు తెలపాలని వీరంతా కూడా పవన్ కళ్యాణ్ గారీ బినామీలే శ్రీ నగర్ కాలనీ లోని సాగర్ సోసైటీ నుంచి త్రివిక్రమ్ కార్యాలయం నుంచి బ్లాక్ స్కార్పియో వాహనంలో అక్రమ డబ్బు రవాణా చేసిన మాట వాస్తవం కాదా పవన్ కళ్యాణ్ ప్రజలకి సమాధానం చెప్పాలని పోతిన డిమాండ్ చేశారు.నర్రా శ్రీనివాస్ పేరున హైదరాబాద్ లో కూడా పెద్ద ఎత్తున పవన్ కళ్యాణ్ ఆస్తులు కొన్నారని ఈ డబ్బులు అన్నీ కూడా చంద్ర బాబు నాయుడు ఇచ్చినవేటీ టైం అధినేత తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ టీ షాపులలో తన బ్లాక్ మనీ ఒక్కోక్క షాపులో 5లక్షలు మార్చిన మాట వాస్తవం దాని కోసమే కదా ఆయన్ని పక్కన పెట్టుకుందిటీజీ. విశ్వ ప్రసాద్ కూడా పవన్ కళ్యాణ్ బినామీ అని పవన్ కళ్యాణ్ బ్లాక్ మనీ నీ వైట్ చెయ్యడానికే విశ్వ ప్రసాద్ తో 7 సినిమాలు చెయ్యడానికి ఒప్పుకున్నాడని పోతిన ఆరోపించారు.కాకినాడలో కూడా పవన్ కళ్యాణ్ ఆస్తులు కొనడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అసెంబ్లీ, పార్ల మెంట్ టిక్కెట్లు అమ్ముకుని 150 కొట్లు సంపాదించారని ఎంపీ బాలశౌరి తన పొలం అమ్ముకుని 30 కొట్లు ఇచ్చే వరకూ టికెట్ ప్రకటించకుండా బాల సౌరి ని ఏడిపించారని వీటన్నిటి పై మీరు ప్రజలకి సమాధానం చెప్పాలని పోతిన అన్నారు.నీ లాంటి పనికమాలిని ప్యాకేజీస్టార్ ఒక 420 గాడి కోసం నీ గురించి తెలియక ప్రజా ఉద్యమ కారుడు అయిన ఆర్ కృష్ణయ్య లాంటి వ్యక్తుల్ని తాను విమర్శలు చేశానని వారికి నేను బహిరంగ క్షమాపణ చెప్తున్నా..... పవన్ కళ్యాణ్ ఈ రోజు నాలాంటి సామాన్య వ్యక్తులను మోసం చేసి పెత్తం దారుడు అయిన సుజనా చౌదరికి సీటు ఇచ్చి నేడు ప్రచారానికి వస్తున్నారు .ఆఖరికి నేను పాత కార్యాలయం నడిపిన చోటే ఆయన సభ పెట్టారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా నా మార్క్ కనబడుతుందని కాబట్టి ప్రజలందరూ కూడా ఇవన్నీ గమనించి ఆయనకు తగిన బుద్ధి చెప్పాలని పోతిన పిలుపునిచ్చారు.

## గుండె జబ్బు బాధిత బాలిక తల్లికి దీవెన ఫౌండేషన్ చేయూత



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సంవత్సరమునర వసిపావ ఎలమండ్ల విహశ్రీ ఒకసారి బైపాస్ సర్జరీ చేయడం జరిగింది. మరల రెండవసారి కూడా ఆపరేషన్ చేయవలసి ఉన్నది చిట్టినగర్ కలరా హాస్పిటల్ కు చెందిన తల్లి అనూష (తండ్రి లేరు) సహాయము కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా గురువారం దేవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీసులు తరఫున 15000/- రూపాయల ఆర్థిక సహాయం పాప ఆపరేషన్ నిమిత్తం అందజేయడం జరిగింది. దీవెన ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు బాధిత పసి పాప ఇంటికి వెళ్లి సహాయం అందజేయడం జరిగింది. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తరలి కృతజ్ఞతలు తెలియపరచడం పట్ల బాలిక తల్లి పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

## నందిగామలో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని తంగిరాల సౌమ్య ని అత్యంత మెజార్టీతో గెలిపించండి

### యునైటెడ్ క్రిస్టియన్ స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్ పిలుపు



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నందిగామ ఎన్డీయే కూటమి అభ్యర్థిని తంగిరాల సౌమ్య ని అత్యంత మెజార్టీతో గెలిపించాలని యునైటెడ్ క్రిస్టియన్ స్టేట్ అధ్యక్షుడు అప్పికట్ల జవహర్ పిలుపునిచ్చారు. తొలుత సెక్రెటరీ పల్లె పోగు ప్రసాద్ ట్రెజరీ వంగూరి చంటి శాలువా కప్పి సన్మానించి విజయోనస్తు అంటూ విష్ చేశారు. మతాచారం ప్రకారం ప్రత్యేక ప్రార్ధనలు చేయించిన జపమాలను సౌమ్య కి



అందించారు. నందిగామ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని నీ మర్యాదపూర్వకంగా కలిసిన యునైటెడ్ క్రిస్టియన్ స్టేట్ ప్రెసిడెంట్ అప్పికట్ల జవహర్ యునైటెడ్ క్రిస్టియన్ స్టేట్ సెక్రెటరీ పల్లె పోగు ప్రసాద్ ట్రెజరీ వంగూరి చంటి శాలువా కప్పి సన్మానించారు.తదుపరి మీడియాతో మాట్లాడుతూ న క్రిస్టియన్ ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసిన వేక్తి జగన్ మోహన్ రెడ్డని నా ఎస్సిలు, నాఎస్టీలు, నా బిసి అని చెప్పే మాయమాటలు విని మోస పోవొద్దని ఎన్డీయే అభ్యర్థిని తంగిరాల సౌమ్య ని అత్యంత మెజార్టీతో గెలిపించాలని అప్పికట్ల జవహర్ పిలుపునిచ్చారు. తంగిరాల సౌమ్య గెలుపే లక్ష్యంగా అప్పికట్ల జవహర్ బృందం ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు.ఈ సారీ వైసీపీ మళ్ళీ అధికారం లో కీ వొస్తే ఎంతోమంది ఎస్సిలు ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## నాగుల వెల్లటూరులో తన్నుకున్న తెలుగు తమ్ముళ్లు

### ఆనం సమక్షంలో టిడిపి ఇరువర్గాల మధ్య తోపులాట





**చేజర్ల మే 09 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా చేజర్ల మండలం లోని నాగుల వెల్లటూరు గ్రామంలో గురువారం ఇరువర్గాల టిడిపి నాయకుల మధ్య తోపులాట ఘర్షణ వాతావరణం నెలకొంది. అయితే ఇదంతా ఆత్మకూరు టిడిపి కూటమి అభ్యర్థి మాజీ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి సమక్షంలోనే రెండు వర్గాల నాయకులు బాహాబాహీగా తలపడడంతో ఒక్కసారిగా ఆ గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది.దీనికి గల కారణాలు గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన దౌపాటి రవీంద్ర నాయుడు గడిచిన ఐదు సంవత్సరాల నుండి వైసీపీలో కొనసాగుతున్నాడు.అదే గ్రామానికి చెందిన వేలూరి కేశవ చౌదరి తెలుగుదేశం పార్టీ నాయకుడిగా కొనసాగుతున్నాడు. మొదటి నుండి కూడా చేజర్ల మండలంలో తెలుగుదేశం పార్టీ తరఫున అలుపెరగని పోరాటం చేస్తూ విస్తృతంగా పర్యటనలు చేస్తూ తనకంటూ ఓ గుర్తింపును తెచ్చుకున్న వేలూరి కేశవ చౌదరి అంటే తెలియని వారు లేరు. అయితే దౌపాటి రవీంద్ర నాయుడు ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరేందుకు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు సహకారంతో ఆనం సమక్షంలో టిడిపిలో చేరేందుకు సిద్ధమయ్యారు.ఇక్కడే వేలూరు కేశవ చౌదరి వర్గానికి కొమ్మి లక్ష్మయ్య నాయుడు మీద ఆగ్రహ జ్వాలాలు ఎగసిపడ్డాయి.ఈ నేపథ్యంలోనే గురువారం ఆనం రామనారాయణరెడ్డి నాగుల వెల్లటూరు గ్రామానికి విచ్చేయడం జరిగినది.ఆనం రామనారాయణ రెడ్డి మొదటిగా దౌపాటి రవీంద్ర నాయుడు ఇంటికి చేరుకోవడంతో మొదటినుండి పార్టీకి వెన్నుదన్నుగా కష్టపడిన వేలూరు కేశవ చౌదరి వర్గం ఆగ్రహించారు. ఈ సందర్భంలోనే ఇరువురు వర్గాల మధ్య తోపులాటలు జరిగి ఒకరినొకరు కొట్టుకోవడం జరిగినది.ఇదంతా ఆనం రామనారాయణ రెడ్డి సమక్షంలోనే జరగడం మండలంలో హాట్ టాపిక్ గా మారింది.ఒక్కసారిగా చేజర్ల మండలంలో రాజకీయ ప్రకంపనలు మొదలైనవి. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఎస్ఐ ఎన్ ప్రభాకర్ వారి సిబ్బందితో నాగులు వెల్లటూరుకు చేరుకుని గొడవకు గల సమాచారాన్ని తెలుసుకొని ఒకరికి నొకరికి నచ్చజెప్పి తోపులాటలు జరగకుండా నిలుపుదల చేశారు.

# వైసీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్..ముస్లిం లకు ఏం చేశావ్..

● పేకాట ఆడేవాడు... కార్పొరేటర్ కే తక్కువ ● ఆసిఫ్ నాలుక కోస్తాం ● సుజనా గెలుపునకు ముస్లిం సమాజం కట్టుబడి వుంది ● ఆసిఫ్ కు మైనారిటీ నేతల వార్నింగ్





**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజక వర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి గెలుపునకు ముస్లిం సమాజం కట్టుబడి ఉందని, భారీ మెజారిటీతో గెలిపించుకునేందుకు అందరూ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని టీడీపీ ఏపీ మైనారిటీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఫతావుల్లాహ్ తెలిపారు. భవానీ పురం బీజేపీ ఎన్నికల కార్యాలయంలో ఫ తవుల్లాహ్ మీడియాతో గురువారం మాట్లాడారు. మహిళలతో సహా భారీగా ముస్లిం నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రలోభాలకు లోనైన కొందరు ఆసిఫ్ ను భుజాన వేసుకుని మాట్లాడుతున్నారని అన్నారు. కార్పొరేటర్ గా ఉన్నపుడు ముస్లిం లకు ఆసిఫ్ ఏం చేశారని, మైనారిటీ కార్పొరేసన్ చైర్మన్ గా ఉన్నపుడు ఎవరికైనా రుణాలు ఇప్పించారా అని ఫతావుల్లా ప్రశ్నించారు. బుగ్గ కారు, రెమ్యూనరేషన్ కోసమే చైర్మన్ పదవి తీసుకున్నారని ఆరోపించారు.ఎన్నికల్లో కులాల మతాల ప్రస్తావన తీసుకు రావడం ఆసిఫ్ కు తగదని అన్నారు. పశ్చిమానికి ఎమ్మెల్యే గా సుజనాను, ఎంపీ అభ్యర్థిగా చిన్నిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామనీ ఫతావుల్లాహ్ అన్నారు.

**నాలుక కోస్తాం** సుజనా చౌదరి, కేశినేని చిన్ని గురించి నోరు జారి మాట్లాడితే ఆసిఫ్ నాలుక కోస్తామనీ మైనారిటీ నాయకురాలు ఆషా హెచ్చరించారు. పేకాటలతో కాలం గడిపే ఆసిఫ్ ఎమ్మెల్యేకి తక్కువ కార్పొరేటర్ కి తక్కువ అని ఆషా ఎద్దేవా చేశారు. వెస్ట్ లో సుజనాను 50వేల ఓట్ల మెజారిటీతో, చిన్నిని మూడు లక్షల మెజారిటీతో గెలిపించుకుంటామని ఆషా ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో షేక్ బడే సాహెబ్, ఎండీ మోదీన్, ఎండీ నజీబ్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఫకృద్దీన్, షేక్ జాన్ బాషా, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ భావజాలంతో సాగుతున్న సాయిరాం ప్రచారం

● ఒకప్పుడు కరుడుగట్టిన వైసీపీ నాయకులు నేడు సుజనా గెలుపు కోసం తపన ● వైసీపీ లో నాయకుల్లో స్వార్థాన్ని జీర్ణించుకోలేక.. ఆత్మ వంఛనతో అక్కడ ఇమడలేక...... ● పశ్చిమంలో సందు గొందుల్లో మండుటెండల్లో సైకిల్ పై సాగుతూ



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆయన ఒకప్పుడు ఆయన కరడు గట్టిన వైసిపి నాయకుడు అయితే జాతీయ భావజాలం మెండుగా ఉన్న వ్యక్తి.



అందుకే ప్రధాని మోడీ పై ఉన్న అభిమానంతో బీజేపీ లో చేరారు. సైకిల్ కు బీజేపీ జెండాలు కట్టుకుని పశ్చిమ నియోజకవర్గం లో పేర్ల సాయిరాంకమలం గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ప్రజలను చైతన్య పరుస్తూ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నాయకుల్లో స్వార్థాన్ని జీర్ణించుకోలేక ఆత్మ వంచనతో అక్కడ ఇమడలేక తన సైకిల్ మీదే ప్రయాణం కొనసాగిస్తూ సుజనా చౌదరి గెలుపు కోసం కృషి చేస్తున్నారు .కరుడు కట్టిన వైకాపా పార్టీ నాయకునిగా ఉన్న పేర్ల సాయిరాం ఎన్నికల నోటిఫికేషన్ ముందు వరకు వైకాపాలో కొనసాగారు . జాతీయ భావజాలంతో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మీద ఉన్న అభిమానంతో సుజనా చౌదరి గెలుపే లక్ష్యంగా ఆయన సమక్షంలో భాజపాలో చేరిభారత్ మాతాకీ జై అంటూ ప్రయాణం ప్రారంభించారు. సుజనా చౌదరి గెలుపు, ఆవశ్యకతను వివరిస్తూ సాగుతున్న సాయిరాం ప్రచారం ప్రజలను ఆకట్టుకుంటోంది. నియోజకవర్గానికి ఆయన గెలిస్తే చేసే మేలు వివరిస్తూ చేపడుతున్న ప్రచారానికి ఓటర్లు నుంచి మంచి స్పందన వస్తోంది. సుజనా ని ఎందుకు గెలిపించాలీ..తద్వారా నియోజవర్గ అభివృద్ధి ఎలా జరుగుతుందన్న అంశాలను సాయిరాం సోదాహరణంగా ప్రజలకు వివరిస్తున్నారు. 22 డివిజన్లలో ఇటువంటి అంకిత భావం కలిగిన సైనికులు వున్నారు. వీరందరూ బీజేపీకి సంపూర్ణ సహకారం అందజేస్తున్నారు.

# ఆర్యవైశ్య నాయకులకి టిడిపిలో సముచిత స్థాన పదవులు

● నియమాక పత్రాలు అందించిన కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఆర్యవైశ్య టిడిపి నాయకులకి పార్టీలో వివిధ హోదాల్లో పదోన్నతులు లభించాయి. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా



కార్యదర్శిగా వి.వి.కె.నరసింహారావు , తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గా నూకల నాగేశ్వరరావు , తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గా కె.ఎల్.వి సతీష్ కుమార్, తెలుగేదశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శిగా వెల్లంకొండ రాఘవేంద్ర నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం విజయవాడ పార్లమెంట్ కార్యాలయం పత్రిక ప్రకటన విడుదల చేసింది. టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ ఈ నలుగుర్ని ఈ పదవుల్లో నియమించాల్సిందిగా సిఫార్స్ చేయటం జరిగింది . ఈ మేరకు తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా విజయవాడ పార్లమెంట్ అధ్యక్షుడు నెట్టెం రఘురాం వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియమాక పత్రాలను వీరంతా ఎన్టీఆర్ భవన్ లో నెట్టం రఘురాం, కేశినేని శివనాథ్ చేతుల మీదుగా అందుకున్నారు. నియమాక పత్రాలు అందుకున్న నాయకులకు అభినందనలు తెలియజేయటంతో పాటు పార్టీ గెలుపు, పార్టీ అభివృద్ది కోసం కృషి చేయాలని నెట్టం రఘురాం, కేశినేని శివనాథ్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు దూండీ రాకేష్ పాల్గొన్నారు.

# వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి

● రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు





**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన మంచిని చూసి ప్రజలు ఓట్లు వేయబోతున్నారని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వెలంపల్లి శ్రీనివాసరావు అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 61వ డివిజన్ పాయకాపురంలో గురువారం ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, వెలంపల్లి అల్లుడు రాందేవ్ తో ప్రతి గడపకు వెళ్లి.. జగనన్న పాలనలో జరిగిన మేలును వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు నేరుగా ఈ ప్రభుత్వం లబ్ధి చేకూర్చినట్లు మల్లాది విష్ణు వెల్లడించారు. మొట్టమొదటిసారిగా మేనిఫెస్టోకు అర్థం చెబుతూ.. అందులో 99.4 శాతం హామీలను నెరవేర్చినట్లు వివరించారు. అది చూసి ఓర్వలేక కూటమి నేతలు ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారన్నారు. చంద్రబాబు కుట్రలు చేసి సంక్షేమ పథకాలు ఆపగలరేమో కానీ.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని మాత్రం ఆపలేరని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఐదేళ్లలో అక్షరాల రూ. 47.68 కోట్ల సంక్షేమం

గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని కుటుంబాలు మన ప్రభుత్వంలో హాయిగా జీవించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తుపై ఆశలు కల్పించారని మల్లాది విష్ణు అన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పథకాల ఒరవడిని మరింత పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గత ఐదేళ్లలో డివిజన్లో అక్షరాల రూ. 47.68 కోట్ల సంక్షేమాన్ని అందజేసినట్లు వెల్లడించారు. వైఎస్సార్ పింఛన్ కానుక ద్వారా ప్రతి నెలా 1,697 మందికి ఇంటి వద్దకే ఠంఛన్ గా పింఛన్ అందజేస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా 1999 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 6.75 కోట్లు., అమ్మఒడి పథకం ద్వారా 1,626 మంది తల్లులకు రూ. 5.23 కోట్లు., చేదోడు ద్వారా 83 మందికి రూ. 17 లక్షలు., ఈబీసీ నేస్తం ద్వారా 108 మందికి రూ. 27.45 లక్షలు., జగనన్న విద్యాదీవెన ద్వారా 880 మందికి రూ. 2.59 కోట్లు., వసతి దీవెన ద్వారా 817 మందికి రూ. 88.62 లక్షలు., కాపు నేస్తం ద్వారా 180 మందికి రూ. 60 లక్షలు., సున్నావడ్డీ పథకం ద్వారా 2,530 మందికి రూ. 1.03 కోట్లు., వైఎస్సార్ చేయూత ద్వారా 592 మందికి రూ. 2.30 కోట్ల సంక్షేమాన్ని డివిజన్ ప్రజలకు అందజేసినట్లు చెప్పారు. సీఎం జగన్ ఆలోచనలను, నవరత్నాల పథకాలను తట్టుకుని నిలబడే శక్తి రాష్ట్రంలో ఏ ఒక్క రాజకీయ పార్టీకి లేదని స్పష్టం చేశారు.

## మేలు చేసే ప్రభుత్వం మాది

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనపై ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని.. ఆ నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా తామంతా పనిచేస్తున్నట్లు మల్లాది విష్ణు తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో డివిజన్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రధానంగా రూ.84.35 లక్షలతో శాంతినగర్ ప్రధాన రహదారి నిర్మించుకున్నట్లు వెల్లడించారు. రూ. 69 లక్షలతో హెచ్ బ్లాక్ లో రహదారులు, రూ.93 లక్షలతో ప్రశాంతి నగర్లో నూతన రోడ్లను నిర్మించుకున్నట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా విడుదలైన రూ. 80 లక్షలతో అనేక రహదారులకు మోక్షం లభించిందన్నారు. ఎలక్ట్రిసిటీ కాలనీలో రూ. 30 లక్షలు, ప్రగతినగర్లో రూ. 40 లక్షలతో సిమెంట్ రోడ్లను నిర్మించుకున్నట్లు పేర్కొన్నారు. గత తెలుగుదేశం హయాంలో పాయకాపురం చెరువు ఆక్రమణలకు గురికాగా.. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 3.71 కోట్లతో అహ్లాదకరంగా తీర్చిదిద్ది ప్రారంభించుకున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. హెచ్ బ్లాక్ లో రూ. 70 లక్షలతో స్థానికంగా నూతన సచివాలయ భవనాన్ని నిర్మించి ప్రారంభించుకోవడం ద్వారా.. ప్రజలకు పాలన మరింత చేరువైందన్నారు. తెలుగుదేశం హయాంలో ఈ పనులన్నీ ఎందుకు చేయలేకపోయారో ఆ పార్టీ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలన్నారు. అలాగే వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని, ఎమ్మెల్యే అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాస్ లను అఖండ మెజారిటీని అందించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నాయకులు ఉమ్మడి వెంకట్రావు, నాళం బాబు, బి.కళ్యాణి, వెంకటేశ్వరరావు, మీసాల సత్యనారాయణ, ఆర్.ఎస్.నాయుడు, మాలకొండయ్య, కె.ఎస్.ఆర్.నాయుడు, నాగరాజు, ప్రకాష్, నాగిరెడ్డి, నాగమణి, రంగారెడ్డి, ప్రసాద్ రెడ్డి, అనిల్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రజల కలలను ప్రతి విషయంలోనూ నిజం చేస్తా

● రాష్ట్రానికి ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలుపు చారిత్రక అవసరం
● ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టి కొండ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను నిజం చేస్తానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. సితార వద్ద ఎన్ కన్వెన్షన్ హాల్ లో గురువారం డివిజన్ ఇన్ చార్జ్ లు, బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి డివిజన్ లోని ఏరియా కన్వీనర్లు బూత్ కన్వీనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఓటింగ్ శాతం పెంచేలా కృషి చేయాలన్నారు. బీజేపీ–టీడీపీ–జనసేన నాయకులు కార్యకర్తలు ఐక్యంగా కలిసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానని మరోసారి స్పష్టం చేశారు. అయిదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏం చేశారో వైసీపీ నాయకులు చెప్పాలన్నారు. కార్పొరేటర్ గా డివిజన్ అభివృద్ధిని విస్మరించిన వ్యక్తి ఎమ్మెల్యేగా పోటీ చేయడం సిగ్గుచేటు అన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు తన పేరు చిరస్థాయిగా నిలిచిపోయేలా పశ్చిమాన్ని అభివృద్ధి చేస్తానని రోల్ మోడల్ గా నిలబెడతానని హామీ ఇచ్చారు. కార్యకర్తల సంక్షేమ లక్ష్యంగా ఆరోగ్య సురక్ష బీమా పథకాన్ని ప్రవేశపెడతానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎన్డీయే కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. . ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ అబ్దుల్ సత్తార్, టీడీపీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, టీడీపీ డివిజన్ ప్రెసిడెంట్ ముదిరాజ్ శివాజీ, టీడీపీ డివిజన్ సెక్రటరీ వల్లభనేని ప్రసన్నలక్ష్మి, జనసేన డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, జనసేన నాయకులు తిరుపతి సురేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్!!!



**మచిలీపట్నం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రం కృష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. కృష్ణ విశ్వవిద్యాలయంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూములలో పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరిచేందుకు అసెంబ్లీల వారీగా వేరువేరు మార్గాలు ఏర్పాటుకు అవసరమైన బార్కేడింగ్ పనులు కలెక్టర్ పరిశీలించారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, వీటన్నిటిని అనుసంధానించి, అభ్యర్థులు వారి ప్రతినిధులు పరిశీలించేందుకు సీసీటీవీలు డిస్ప్లే రూములు పార్లమెంటు, అసెంబ్లీలకు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. వివిధ నియోజకవర్గాల పరిశీలకులకుల కోసం కేటాయించిన రూములలో టీవీలు, అవసరమైన కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వీరి కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పోలింగ్ అనంతరం వచ్చే వాహనాలు పార్కింగ్ స్థలాల్లో వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడకుండా క్వారీ డస్ట్ తో పటిష్టపరచాలన్నారు. ఏఎస్పి లు జి.వెంకటేశ్వరరావు, ఎస్డిసి ప్రసాద్, ఏడి సర్వే మనిషా త్రిపాఠి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, ఆర్ అండ్ బి ఈఈ కే శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కొండప్రాంతాల్లో సరైన మెట్లు లేవు, మెట్రో రైలు లేదు... బుల్లెట్ ట్రైన్ తెస్తారట!

● ప్రధాని టూర్ తో ఒరిగిందేమిటి? పవన్ ఒంగి ఒంగి దండాలేంటి ● పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు ● పశ్చిమలో జైభారత్ బ్యాటరీ టార్చ్ భారీ రోడ్ షో



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మెట్లు లేవు, మెట్రో లేదు గాని, బుల్లెట్ ట్రైన్ గురించి ప్రధాని మోదీ చెప్పుకొస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామారావు ఎద్దేవా చేశారు. విజయవాడ పశ్చిమలోని కొండ ప్రాంతవాసులకు మెట్లు కూడా సరిగా లేవని, ఇక ఎక్కడా మనకి మెట్రో రైలు కూడా లేదన్న విషయాన్ని ప్రధాని మరిచారన్నారు. ప్రధాని మోదీ బుల్లెట్ ట్రైన్ కావాలా? అంటే, అటు చంద్రబాబు, ఇటు పవన్ కల్యాణ్ చెరో పక్కా చేరి డింగ్ డాంగ్ లా చిడతలు వాయిస్తున్నారని విమర్శించారు. విజయవాడలో గురువారం జై భారత్ రోడ్ షో నిర్వహించింది. నగరంలోని రథం సెంటర్ నుంచి బ్రాహ్మణ వీధి మీదుగా, చిట్టినగర్ వరకు బ్యాటరీ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పోతిన వెంకట రామరావు మాట్లాడుతూ, విజయవాడకు ప్రధాని మోదీ వచ్చి ఏం మేలు చేశారని ప్రశ్నించారు. అమరావతి ప్రకటించారా? ప్రత్యేక హోదా ప్రకటించారా? మరి దేని



గురించి పవన్ కల్యాణ్, చంద్రబాబు దండాలు పెడుతున్నారని విమర్శించారు. అటు జగన్, ఇటు చంద్రబాబు, పవన్ అంతా కలిసి ఏపీ ప్రయోజనాలకు పణంగా పెట్టారని ఆరోపించారు. జైభారత్ బ్యాటరీ టార్చ్ ని గెలిపిస్తే, తాను వన్ టౌన్ లోని కొండప్రాంత వాసులకు స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తానని, కొండ మెట్లు పునర్ నిర్మిస్తామని తెలిపారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి, వైసీపీలు దొందూదొందేనని, వీటికి ప్రత్యామయంగానే జైభారత్ నేషనల్ పార్టీ జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రజా క్షేత్రంలోకి వచ్చిందన్నారు. జైభారత్ రోడ్ షోలో పోతిన రాముతోపాటు కార్మిక నాయకుడు బూరాడ యజ్ఞనారాయణ, జైభారత్ లీగల్ సెల్ అధ్యక్షుడు మహంత్ నాయర్, బెజవాడ నాని, పోతిన శ్రీనివాసరావు, రాయన మణి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో అంబికా లక్ష్మినారాయణ



**అనంతపురం మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనంతపురం అర్బన్ లోని న్యూ టౌన్ వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో ఆర్యవైశ్యుల ఆత్మీయ కలయిక సమావేశానికి అనంతపురం అర్బన్ శాసనసభ అభ్యర్థి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణలు బుధవారం హాజరైనారు. ఈ సందర్భంగా అంబికా మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు ఎటువంటి ఇబ్బందులు వున్నా, సహాయం కావాలన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# తాతయ్య మాటలు



పెంచుకుంటే జ్ఞానము
దక్కుతుంది గౌరవము
దిద్దుకుంటే పొరపాట్లు
చక్కబడును జీవితము
ఆవరిస్తే బద్దకము
భవిత అతలాకుతలము
కల్గియున్న చురుకుదనము
పనులన్ని సఫలీకృతము
తరిమితే దురలవాట్లు
జీవితంలో మిరుమిట్లు
క్రమశిక్షణ లోపిస్తే
బ్రతుకంతా ఆటుపోట్లు
అమ్మానాన్నల మాటలు
ఆలకిస్తే దీవెనలు
ఆచరణలో పెడితే
చల్లగుండును బ్రతుకులు
చరవాణి చేతుల్లో
బందీలు కాకండీ!
అమూల్యమైన కాలాన్ని
వృథా కానివ్వండీ!
విలువైనవి పుస్తకాలు
వెలుగిచ్చే కాగడాలు
అనుదినమూ చదివితే
వెలిగేను మస్తకాలు
పెరగాలి సంస్కారము
చేయాలి ఉపకారము
చేయకూడదు అపకారము
తరమాలి అహంకారము
పది మందికి సాయపడి
ఆదర్శం చూపాలి
మంచి మంచి పనులు చేసి
జన్మ సార్థకమవ్వాలి

**-గద్వాల సోమన్న**
9966414580

# కుమ్మరిపాలెం, "కౌస్తుభ నివాస్" అపార్ట్మెంట్స్ లో వైసీపీ నాయకుల ఎన్నికల ప్రచారం



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గ వైయస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ , మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మీ లతో కలిసి పాల్గొన్న ఎంపీ కేశినేని నాని తనయ శ్రీమతి కేశినేని శ్వేత రాష్ట్ర జైన్ కార్పొరేషన్ జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి లు 39 వ,డివిజన్ కార్పొరేటర్ గుడివాడ రాఘవ నరేంద్ర ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ పరిధిలోని శ్రీ మునిసువ్రత్ జైన్ టెంపుల్లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాతాజీ అమీరసాశ్రీజీ కేశినేని శ్వేత కి, వైయస్సార్సీపీ నాయకులకు ఆశీర్వాదాలు అందించారు.ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులకు అన్నీ విధాలా ప్రభుత్వం నుండి, కేశినేని భవన్ ద్వారా అండగా ఉంటామని చెప్పారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోని సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని వివరించి, జైన్, రాజస్తానీ సామాజికవర్గానికి కల్పించిన రాజకీయ అవకాశాలను వివరించారు.మీ ట్రాఫిక్ కష్టాలను తీరుస్తున్న కనకదుర్గ ఫ్లైఓవర్ ను సాధించి, అందుబాటులోకి తెచ్చింది ఎంపీ కేశినేని నానన్నారు. అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న షేక్



ఆసిఫ్ ని ఎమ్మెల్యేగా, కేశినేని నాని ని మళ్ళీ ఎంపీగా గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు,డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారులతో పోటీ పడుతున్నాం

- బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులందరూ ఏకం కావాలి
- మీడియా సమావేశంలో మైలవరం నియోజకవర్గం

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు



**ఇబ్రహీంపట్నం మే 09(వార్తా ప్రభ ప్రతినిధి):–** మైలవరం నియోజకవర్గంలో ఎన్నో ఎటుగా బతుకు పోయిన పోటీ పడుతున్నామని, పోటీని ఎదుర్కునేందుకు నియోజకవర్గంలో ఉన్న బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు మైలవరం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు. కొండపల్లిలో గురువారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ప్రక్కన ఈ పేదవాడి గెలుపు కోసం పనిచేయడానికి సామాన్యులు –పెద్దలు ఉన్నారని, వసంత పక్కన మాత్రం డబ్బు వెదజల్లే రక్తం దారులు ఉన్నారని తెలిపారు. నాలుగు నెలల క్రితం వరకూ ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ కొండపల్లి లో నేను చేసిన అభివృద్ధి ఎవరూ చేయలేదన్నారు. ఇప్పుడు అభివృద్ధి లేదంటున్నారు,అది అబద్దమా? ఇది అబద్దమా? అనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గెలుపు కోసం మద్యం, డబ్బు వసంత కృష్ణప్రసాద్ భారీగా నియోజకవర్గానికి తరలించారు. పట్టుబడుతున్న మద్యం, డబ్బు దానికి ఉదాహరణ. గత 3 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వసంత నాశనం చేశారు. దోచుకోవడం దాచుకోవడం తప్ప మైలవరం చేసింది ఏమీ లేదు. ఇప్పుడు ఉన్న మీ పార్టీ వాళ్ళే అప్పుడు నీకు పెట్టిన ముద్దు పేరు వీరప్పన్ మర్చిపోయావా.? ప్రజలు వసంత కృష్ణప్రసాద్ ని నమ్మరు, తప్పకుండా రేపటి ఎన్నికల్లో గుణపాఠం చెప్తారు అని తెలిపారు. తాము అధికారంలో రాగానే నియోజకవర్గంలో రెండు నెలల్లోనే నీటి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇంటింటికి కులాయి పథకానికి ముఖ్యమంత్రి ఎప్పుడో నిధులు కేటాయిస్తే ఇప్పటివరకు ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదు ఎమ్మెల్యే వసంత సమాధానం చెప్పాలని ఆయన కోరారు. బూడిద సైతం దోచుకోవటం ఆయనకు అలవాటుగా మారిందని. మళ్లీ గెలిచి దోపిడీ చేయడం మాత్రమే ఆయన చేసే ముఖ్యమైన పని అని అన్నారు.

# ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోండి

- జగనన్న పిలుపుతో మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటెయ్యండి
- చేజర్ల మండలంలో వైసిపి అభ్యర్థి మేకపాటి ముమ్మర ప్రచారం





**చేజర్ల మే 09 (వార్తాప్రభ)** రెండు రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటును వినియోగించుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం చేజర్ల మండలం కాకివాయి కండాపురం చిత్తలూరు గ్రామాలలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు సాదర స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించా లని కోరుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలకు ఇక రెండు రోజులు మాత్రమే సమయం ఉందని ప్రచార కార్యక్రమంతో పాటు ప్రజలకు ప్రలోభాలకు లొంగిపోకుండా ఉండాలని తెలుపుతున్నామని అన్నారు. ఐదు సంవత్సరాల ఒక ప్రభుత్వం ఎలా పనిచేసిందో ప్రజలందరూ గమనించాలని ఈ రెండు రోజుల ప్రభావంతో ప్రజలు మారిపోకూడ దని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు బెదిరింపు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అలాంటి బెదింపులను ఎవరూ లెక్కచేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించేందుకు కోట్లాది రూపాయలను జగనన్న అందచేయడం జరిగిందని వివరించారు. కాకివాయి గ్రామంలో 250 ఎకరాల్లో రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు కోట్లాది రూపాయలు సంక్షేమాన్ని అందించడం జరిగిందని అన్నారు. ఐదేళ్ల పాటు జగనన్న పాలనలో రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం పట్టిందని రానున్న రోజుల్లో మరింతగా రాష్ట్ర ప్రజలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు జగనన్నకు మద్దతు తెలపాలని, సంక్షేమ ప్రభుత్వ సాధన కోసం మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీగా విజయసాయి రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# హబ్సిగూడ ప్రధాన రోడ్డులో ఫాస్ట్రాక్ నూతన స్టోర్ ప్రారంభం

**నాచారం, మే 9 (వార్తా ప్రభ)** ఫాస్ట్రాక్ హైదరాబాద్ లో గురువారం ఆరు కొత్త స్టోర్లను ప్రారంభించిది. హబ్సిగూడ లో టైటాన్ కంపెనీ లిమిటెడ్ వాచెస్ అండ్ వేరబుల్స్ సీఈఓ సుపర్ణ మిత్ర మరియు టైటాన్ కంపెనీ లిమిటెడ్ రీజినల్ బిజినెస్ హెడ్–సౌత్ రీజియన్ అజయ్ ద్వివేది లు ఫాస్ట్రాక్ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుపర్ణ మిత్ర మాట్లాడుతూ, "టైటాన్‌కు ప్రజల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. నగరంలో మా కొత్త ఫాస్ట్‌ట్రాక్ స్టోర్‌లను ప్రారంభించడం మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఫాస్ట్రాక్ యొక్క అత్యాధునిక గడియారాలు, స్మార్ట్‌వాచ్‌లు, సన్‌గ్లాసెస్, బ్యాగ్‌లు మరియు ఫ్యాషన్ అండ్ బోల్డ్ ఉత్పత్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు, హైదరాబాద్‌లోని ఐటీ పరిశ్రమలో ఆధునిక వినియోగదారుల సంఖ్య పెరుగుతోందనీ , పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్‌లను దృష్టి లో ఉంచుకొని సరికొత్త వాటిని విడుదల చేస్తున్నామన్నారు హైదరాబాద్‌లోని కొత్త స్టోర్‌లు దిల్‌సుఖ్‌నగర్, హబ్సిగూడ, ఖారా?నా, బీరంగూడ, నెక్సస్ మాల్ (కుకట్‌పల్లి) అండ్ శరత్ సిటీ క్యాపిటల్ మాల్ (కొండాపూర్)లో ప్రారంభించినట్లు తెలిపారు.

# చంద్రబాబుతోనే గ్రామీణ వైద్యులకు మేలు

## టిడిపికి మద్దతు పలికిన కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్



**అనుమసముద్రంపేట మే 09 (వార్తాప్రభ)** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే గ్రామీణ వైద్యులకు ఆర్ఎంపి లకు మేలు జరుగుతుందని జిల్లా కమ్యూనిటీ పారామెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ షేక్ సిరాజ్ జిల్లా కమ్యూనిటీ పారామెడికల్ మెడికల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఖాజా మియా లు పేర్కొన్నారు. ఈ మేరకు టిడిపి అభ్యర్థుల కు మద్దతు ప్రకటిస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారం ఏఎస్పేటలో స్థానిక విలేకరులతో జిల్లా అధ్యక్షులు డాక్టర్ షేక్ ఖాజామియా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గ్రామీణ వైద్యులకు ఎటువంటి గుర్తింపు ఇవ్వలేదని 2014లో టిడిపి ప్రభుత్వం వచ్చాక గ్రామీణ వైద్యులకు గుర్తింపు జీవో ఇవ్వడం జరిగిందని తెలిపారు అయితే ప్రభుత్వం మారడంతో జీవనం రద్దు చేశారని పేర్కొన్నారు. ఇటీవల టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్రలో గ్రామీణ వైద్యులకు ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేస్తామని వారికి కావలసిన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు టిడిపి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే గ్రామీణ వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని సమస్యలన్నీ పరిష్కరిస్తామని నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు అలాగే కమ్యూనిటీ పారామెడికల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ షేక్ సిరాజ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అసెంబ్లీ స్థానాలలో టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఖాజా రసూల్ మస్తాన్ వలి షాకీర్ భాను కిరణ్ నాయబ్ రసూల్ దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే పేదలకు న్యాయం –ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్

- *కాంగ్రెస్ పార్టీలో 100 మంది చేరిక.*



**కైకలూరు మే 9 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం, వదర్లపాడు గ్రామంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన బొడ్డు నోబుల్. గ్రామస్థులు, మహిళలు, నాయకులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ వైసీపీ ప్రభుత్వంలో వంట



గ్యాస్ భారాన్ని మోయలేక పోతున్నామని, మన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూ:లకే గ్యాస్ బండ ఇస్తాను అనడం చాలా సంతోషకరం, అలాగే మహిళా మహాలక్ష్మీ అంటూ నెలకు రూ 8,333 అంటే సంవత్సరానికి లక్ష రూపాయలు ఇచ్చే గ్యారంటీ, స్కూల్ పిల్లలకు కె.జి నుండి పీజీ వరకు ఉచిత విద్య అందించడం వంటి గ్యారంటీలతో మాకు మంచి జరుగుతుందని నమ్మి వెంట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కైకలూరు నియోజకవర్గం సిపిఎం, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు వదర్లపాడు గ్రామ పెద్దలు గ్రామస్తులు బొడ్డు నోబుల్ అభిమానులు పాల్గొన్నారు.

# హామీ ఇస్తున్న కొల్లేరు సొసైటీ భూములను తిరిగి తవ్విస్తా

## సొసైటీ చెరువుల రైతుల సమావేశంలో ఎన్డీఏ అభ్యర్థి కామినేని.



**కైకలూరు మే 9 (వార్తా ప్రభ)** ఈ రోజు కొల్లేరు సొసైటీ చెరువుల రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో కైకలూరు నియోజకవర్గం అసంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిధి గా పాలుగ్గోన్నారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతు మన ఎన్డీఏ కూటమి అధికారం లోకి వచ్చిన తర్వాత సొసైటీ చెరువులను పునర్దించడం జరుగుతుందని మీ అందరికి హామీ యిస్తున్న అన్నారు. జగన్ రెడ్డి రాష్ట్రాని అప్పుల్ల ఊబిలోకి నెట్టేశాడు, పోలవరం లేదు,రాజధాని లేదు, మన పిల్లలకు ఉద్యోగ



అవకాశాలు కూడా లేవు, ఈ ప్రభుత్వంలో సొంత చెల్లెలకు న్యాయం చేయలేనివాడు, మనకేం చేస్తాడు మన నియోజవర్గంలో గతంలో నా హాయంలో చెరువుల తవ్వడానికి ఎటువంటి పర్మిషన్ ఉండేది కాదు, ఎవరికి రూపాయి ఇచ్చేవాళ్ళం కాదు కానీ ఇప్పుడు చెరువుల తోవ్వాలంటే ఇక్కడ ఎమ్మెల్యేకి డబ్బులు కట్టాలి. అసలు ఈ ఎమ్మెల్యే ఏం చేశాడు నమ్మి ఓట్లేసినందుకు మీ మీదే కేసులు పెట్టాడు ఈ ఎమ్మెల్యే ల్యాండు, శాండు మాఫియాతో నియోజకవర్గాన్ని మొత్తాన్ని దోచేశాడు ఎమ్మెల్యే నియోజవర్గంలోనే ప్రజలు కుటుంబ పాలనతో విసిగిపోయారు. ఎమ్మెల్యే తన సొంత ఆస్తులు పెంచుకోవడానికి ప్రభుత్వ షాపులను అర్ధరాత్రి పడగొట్టాడు. ఎవరన్నా ఏదన్నా ప్రభుత్వ పని మీద ఎమ్మెల్యే దగ్గరికి వెళ్తే పనిచేసే సామర్థ్యం లేక మీరు నాకు ఓటే లేదు అంటాడు నియోజవర్గం ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా దోచుకున్న డబ్బుతో అర్ధరాత్రిలో మీ ముందుకు వస్తున్నాడు ఎమ్మెల్యే చెరువులో తక్కువ లీజుకి తీసుకోవడం, ఇవ్వకపోతే వాళ్ళ బెదిరించి పోలీస్ స్టేషన్లో పెట్టి కొట్టడం ఎమ్మెల్యే చేసే పని రాబోయే రోజుల్లో ఎవరు భయపడవలసిన పని లేదు,నేను ఇక్కడే ఉంటాను మీ అందరికి అందుబాటులో ఉంటాను ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రం ద్వారా అత్యధిక నిధులు తీసుకొచ్చి జనజీవని మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సదుపాయం కల్పిస్తాను నష్టాల బాటలు నడుస్తున్న చేపల పరిశ్రమలను లాభాల బాటలోకి తీసుకొస్తాను కొల్లేరుకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం లోని ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాలుగ్గోన్నారు.

## చింతల స్వప్న విజయ్ కుమార్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా

# 12 సంవత్సరాల వికలాంగు రాలైన బాలికకు వీల్ చైర్ అందజేత



**జవహర్ నగర్,మే,9:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సివిఆర్ న్యూస్ విజయ్ కుమార్ పెళ్లిరోజు సందర్భంగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి సహకారంతో చింతల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఒక వికలాంగురాలు 12 సంవత్సరాల బాలికకు వీల్ చైర్ ఇవ్వడం జరిగినది ఇట్టి విషయమై చిన్నారి బాలిక అసలే నడవడానికి కూడా వీలు లేని పరిస్థితుల్లో మతిస్థిమితం లేకుండా దేవేందర్ నగర్ లో తల్లిదండ్రులతో పాటు నివసించేది బాలికకు ఒక చెల్లి కూడా ఉంది ఇట్టి విషయమై గమనించిన చింతల స్వప్న విజయ్ కుమార్ దంపతులు ఆ వికలాంగురాలుకు వీల్ చైర్ అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. విజయ్ కుమార్ దంపతులకు బాలిక తల్లిదండ్రులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణ తోటి వికలాంగులు, టిఆర్ఎస్ ఉద్యమకారులు భూమా పౌల్, జర పైలం, బ్యూరో చీఫ్ సుధా గాని వెంకటేష్ గౌడ్, చింతల విజయ్ కుమార్, దుర్గం స్వామి నాగటి స్వామి, ప్రశాంత్, బండి రమేష్, మోతే విజయ్ కుమార్, జరా పైలం వీడియో ఎడిటర్ అజయ్, కవిత, కళావతి,కీర్తన, విరాజ్, కీర్తి,ప్రియ, మరియు తదితరులు పాల్గొన్నారు

# కొండపల్లి లో కొనసాగుతున్న వసంత శీరిష ప్రచారం



**ఇబ్రహీంపట్నం మే 09(వార్తా ప్రభ ప్రతినిధి):–**ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం నాడు భావనరుషి దేవాలయ ప్రాంతం లో పద్మశాలి కుటుంబాల వారిని కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు మైలవరం నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సతీమణి శిరీష. ఈ సందర్భంగా ఆయన ప్రాంత వాసులను కలిసి వారితో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మ్యానిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ నెల 13 న జరుగునున్న సార్వత్రిక ఎన్నికల్లో మైలవరం నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యే గా పోటీచేస్తున్న వసంత వెంకట కృష్ణ ప్రసాదు కు ఈవియం లో 4 వ నెంబర్ లో నోక్కి సైకిల్ గుర్తు పై మీ ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. యంపి అభ్యర్థిగా పోటీచేస్తున్న కేశినేని శివనాథ్ గారికి ఈవియం లో 1 వ నంబర్ పై నోక్కి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక పార్టీ నాయకులు తెలుగు మహిళలు జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

# పాన్ షాప్ అసోసియేషన్ కి అండగా వుంటా ..సమస్య లు పరిష్కరిస్తా

- విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)
- కేశినేని శివనాథ్ ను కలిసిన పొగాకు దుకాణాదారులు



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ఐదేళ్లగా రాష్ట్రంలో ఏ వ్యాపారస్తులు ఆనందంగా లేరు. ఏ రంగంలోనూ వ్యాపారము సరిగ్గా జరగలేదు. అన్నిరంగాలు కుదేలైయ్యాయి. వీరితో పాటువ్యాపారం లేక పోగాకు, పాన్ షాప్ దుకాణదారులు కూడా నష్టపోయారు. వీరిని ఆదుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తానని టిడిపి విజయవాడ ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. గురువారం గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఫెడరేషన్ ఆఫ్ రిటైలర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరుపున నగర్ పాన్ షాప్ అసోసియేషన్ సభ్యులు వారి సమస్యలు తెలియజేసేందుకు కేశినేని శివనాథ్ కు వినతి ప్రతం అందజేశారు. పాన్ షాప్ అసోసియేషన్ సభ్యులు చెప్పిన సమస్యలపై సానుకూలంగా స్పందించారు. అధికారంలోకి రాగానే చంద్రబాబు దృష్టికి తీసుకువెళతానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.సూరిబాబు, వైస్ ప్రెసిడెంట్ వి.నారాయణరెడ్డి, కోశాధికారి వై.శంకర్ తో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీకి ఎన్డీయే కూటమి పశ్చిమ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుజనా చౌదరి ఫినిషింగ్ టచ్

- బీజేపీలో చేరిన 49 వ,డివిజన్ వైసీపీ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్
- కాషాయ కండువా కప్పుకున్న బుల్లా విజయ కుమార్



**విజయవాడ పశ్చిమ మే 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. సుజనా చౌదరికి మద్దతుగా వైసీపీ 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ కుమార్ బీజేపీలో చేరారు. వైసీపీ సీనియర్ నేత అయిన బుల్లా విజయ్ కుమార్ వందలాది మంది అనుచరులతో బీజేపీలో చేరారు. ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి రావాలని, ఆ స్థాయి గల నాయకుడు విజయ్ కుమార్ అని సుజనా చౌదరి అన్నారు. దళిత వర్గానికి చెందిన విజయ్ కుమార్ వంటి నాయకులు బీజేపీలో చేరడం మరింత బలం చేకూరుస్తుందనే నమ్మకం తమకుందని అన్నారు. ఓటర్లు 13వ తేదీ ఉదయం ఆరు గంటలకు పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని, 75శాతానికిపైగా పోలింగ్ జరిగేలా ఓట్లేయాలని ప్రజలను సుజనా కోరారు.

**చవాకులు పేలితే వైసీపీ నేతల తాట తీస్తా– బుల్లా విజయ్ కుమార్**
సీనియర్లకు వైసీపీలో సరైన గుర్తింపు లేదని విజయ్ కుమార్ ఆరోపించారు. వైసీపీ ఆవిర్భావం నుంచి ఉన్న తాను ఎన్నో అవమానాలను భరించానని చెప్పారు. వైసీపీకి రాజీనామా చేసిన తనపై ఎవరైనా తనపై అవాకులు చవాకులు పేలితే తాట తీస్తానని విజయ్ కుమార్ వైసీపీ నేతలకు వార్నింగ్ ఇచ్చారు. ఈ చేరిక నియోజక వర్గానికి నూతన అధ్యాయాన్ని సృష్టి స్తుందనే నమ్మకం తమకు ఉందని టీడీపీ ఏపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పైలా సోమినాయుడు. బొమ్మసాని సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, యేదుపాటి రామయ్య, రజనీ, మోబిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాను గుర్తుకు ఓటేసి డిఎన్ఆర్ ను గెలిపించండి- డిఎన్ఆర్ సతీమణి.



**: కైకలూరు మే 9 (వార్తా ప్రభ)** రానున్న ఎన్నికలలో వైసీపీ అభ్యర్థుల విజయానికి ఇంటింట ప్రచారానికి కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు సతీమణి దూలం వీరకుమారి ఈ మధ్యాహ్నం కైకలూరు లోని 1,2 వ వార్డులలో వైసీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం లో పాల్గొని,ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థి గా దూలం నాగేశ్వరరావు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని. జనాశీస్సులు కూడా వారిరువురికి అందించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి విజయం చేకూర్చాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రములో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ రథసారథి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం..

- రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి చేయూతనిద్దాం
- డాక్టర్ బి వి జయ నాగేశ్వరరెడ్డి
- సైకో పాలన పోవాలి.... సైకిల్ రావాలి
- హాలహర్వి , నందవరం బీవీ రోడ్ షోకు పోటెత్తిన జనం





**నందవరం,మే 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమ రథసారథి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి చేయూతనిద్దామని ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బి వి జయ నాగేశ్వరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రమైన నందవరం హాలహర్వి ,జగ్గాపురం , ధర్మాపురం,బాపురం, నది కైరవాడి, చిన్నకొత్తలి తదితర గ్రామాలలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయ నాగేశ్వర రెడ్డి సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నందవరం, హాలహర్వి గ్రామాలలో నిర్వహించిన రోడ్ షోకు భారీగా జనం పోటెత్తారు. రోడ్డు వెంట జనం చూస్తుంటే జనసంద్రంగా కనిపించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని నియోజవర్గాన్ని భ్రస్టు పట్టించారన్నారు. మండలంలో తుంగభద్ర నది చెంతనే ఉన్న ముందస్తు ప్రణాళిక లేకుండా త్రాగునీరు ,సాగునీరు లేకుండ చేశారని ఆయన విమర్శించారు. అడిగితే కేసులు, ప్రతి పనిలో అవినీతి తప్ప అభివృద్ధి శూన్యం అని అన్నారు . జగనన్న మంజూరు చేసిన ఇంటి స్థలాలు ఒకటిన్నర సెంట్లు ఇచ్చి ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. తన తండ్రి బివి మోహన్ రెడ్డి ఇచ్చిన ఇళ్ల స్థలాలు, తాను చేసిన అభివృద్ధి పనులు తప్ప వైసీపీ చేసిన అభివృద్ధి సున్నా అన్నారు. మళ్లీ తనను ఎమ్మెల్యేగా ఆదరిస్తే రాజోలు బండ ఆర్డీఎస్ కుడి కాలువ , గురువేంద్ర ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు రెండు పంటలు పండించుకునేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు శాశ్వత మంచినీటి పథకం ద్వారా ప్రతి ఇంటింటికి కొళాయి అందిస్తామని అన్నారు. అందుకే మళ్లీ చంద్రబాబును గెలిపిస్తే బడుగు బలహీన అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన మేనిఫెస్టోను రూపొందించారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే తొలి సంతకం మెగా డియస్సి, నెలకు 3,000 నిరుద్యోగ భృతి, తల్లికి వందనం ద్వారా ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15,000 రూపాయలు ,18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మరియు ఆర్టీసీ బస్సులో ప్రయాణం ఉచితం అని అన్నారు.వాలంటీర్లకు 10,000 రూపాయలు జీతాలు పెంపు ,ప్రతి రైతుకు ఏడాదికి 20,000 వేలు , చేనేతలకు మగ్గం ఉంటే 200 యూనిట్లు కరెంటు ఉచితం అని అన్నారు.మరమగ్గాలు ఉంటే 500 యూనిట్లు కరెంటు ఉచితం అని, సంక్రాంతి, క్రిస్మస్ రంజాన్ తోఫా పండగల కానుకలు యధాతథంగా అమ్ములు జరుగుతుందన్నారు. ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ కింద లక్ష రూపాయలు మంజూరు, ఇంకా అనేక సంక్షేమ పథకాలను ప్రజల ఇంటి వద్దకే ప్రజా పాలనను తీసువస్తాం అని తెలిపారు. ఆర్థిక సంస్కరణల సృష్టికర్త ముందు చూపు కలిగిన దార్శనికుడు టీడీపీ అధినేత చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. సైకో పాలనకు ప్రజలంతా చరమ గీతం పాడాలన్నారు. సైకో పోవాలి సైకిల్ రావాలని, సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించుకుందామన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఉమ్మడి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీవీ జయ నాగేశ్వరరెడ్డి అయిన నాకు సైకిల్ గుర్తుపై ఒక ఓటు , కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజుకు సైకిల్ గుర్తుపై ఒక ఓటు ఈ రెండు ఓట్లను వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాజీ జెడ్పిటిసి ఈరన్న గౌడ్ , దేశాయి గురు రాజారావు, దేశాయి మాధవరావు, జిల్లా మాజీ జడ్పిటిసి వైస్ చైర్మన్ పుష్పావతి , నాగరాజుగౌడ్ , కనకవీరుడు రఘుమూర్తి స్వామి ,మండల క్లస్టర్ ఇన్చార్జి కాసిం వలి , చిన్న రాముడు, హాలహర్వి నారాయణరెడ్డి, ధర్మాపురం గోపాల్, రూపా జగదీష్, జగ్గాపురం చిన్న ఈరన్న, ఎంపీటీసీ లక్ష్మి, బ్రహ్మానందరెడ్డి , గజేంద్ర రెడ్డి, వీరారెడ్డి, నరసింహులు, వెంకట్ రాముడు, శ్రీనివాసులు, వివిధ గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సూపర్ సిక్స్ పథకాలతో ఆర్థిక భరోసా

- టిడిపి, జనసేన, బిజెపీ కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి





**గన్నవరం,మే 9 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు గెలుపును కాంక్షిస్తూ, ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామంలో గ్రామ టిడిపి కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మూడు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి పార్టీలు బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ మోసకార సంక్షేమం అమలు చేస్తూ అన్ని ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై తీవ్రమైన భారం మోపిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. ఈ పరిస్థితిలో నిరుపేదలకు మరియు మధ్య తరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు పెరిగిన ధరల భారం నుండి ఉపశమనం కలిగే విధంగా రూపకల్పన చేశారని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఒక్కరికీ సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని భరోసానిచ్చారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి యార్లగడ్డ వెంకట్రావును, గాజుగ్లాసు గుర్తుకు ఓటువేసి బందరు పార్లమెంటు కూటమి అభ్యర్థి బాలశౌరిని అఖండమైన మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉంగుటూరు గ్రామ సర్పంచ్ కాటూరి వర ప్రసాద్, పార్టీ నాయకులు ఈడ్పుగంటి కృష్ణ మూర్తి, గరిమెళ్ళ అనుషా, గొల్లి శంకర రావు, మారడ పాపరావు, ఈడ్పుగంటి అనంత లక్ష్మీ, దేవర ఆదినారాయణ, దొడ్డి పాపరవు, తవిట నాయుడు, శిలంకి చందు, దాసరి నాగరాజు, సింగిరెడ్డి చంద్రిగా, సీత మరియు టిడిపి, జనసేన, బిజెపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

- శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ డిమాండ్



**కుత్బుల్లాపూర్,మే 9 (వార్తాప్రభ) :** ఇటీవల నిర్మల్ లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడినందుకు యావత్ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. పార్టీల మధ్యలో కులమతాల ప్రస్తావనలు తేవడం బాధాకరమని, రాముడు సీత మీకు చిన్నాన్న, చిన్నమ్మ అవుతార అంటూ అవహేళన చేస్తూ మాట్లాడటం సరికాదని కృష్ణమోహన్ ప్రశ్నించారు. భారత దేశాన్ని హిందూస్తాన్ అంటారని ఈ దేశంలో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరు హిందువులేనని కృష్ణమోహన్ అన్నారు. హిందుత్వం అసలు మతమే కాదని, ఇది ఒక జీవన విధానమని ఆ విషయం తెలియకుండా అద్దంకి దయాకర్ మాట్లాడటం బాధాకరమణి కృష్ణమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. మీకు మీకు పార్టీల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే వ్యక్తిగతంగా దూషించుకోవాలే తప్ప యావత్ హిందువులు మనస్థాపానికి గురయ్యేలా మాట్లాడటం సరికాదని అన్నారు. రాముడు, హిందుత్వ అనే పదాలు బిజెపి పేటెంట్ కాదని, వాటిని ప్రతి భారతీయుడు ఆరాధించి అవలంబించే విధానాలని, రాముడిని హిందువులే కాకుండా హైందవేతరులు కూడా ఒక ఆదర్శమూర్తిగా కొలుస్తారని అలాంటిది కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఇలా రామున్ని రామున్ని పూజించే వారిని ఎందుకు శత్రువుగా చూస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా భారతమాతను అవమానించే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. భరతమాత అన్నవారందరు భరత మాతకు పుట్టారా అంటే మరి ఆ పార్టీ నాయకులు కూడా వారి అధినేత్రి ని సోనియమ్మ అని పిలుస్తారని మరి దీనిని ఏవిధంగా చూడాలని ప్రశ్నించారు. మాత, అమ్మ అని పిలవడం గౌరవమర్యాదలకు ప్రతిబింబాలే తప్ప వాటిని తప్పు పట్టడం అవివేకమని అన్నారు. ఈ విధంగా ప్రవర్తించడం వలన హైందవేతరుల ఓట్లు కొద్దోగొప్పో పడొచ్చు కానీ కాంగ్రెస్ పార్టీ ని అభిమానించే హిందువులు కాస్తా ఆ పార్టీకి దూరమయ్యే అవకాశం ఉందని, దానిని గ్రహించి నోటిని అదుపులో పెట్టుకుంటే మంచిదని హితువు పలికారు. సనాతన ధర్మంలో "అహింసా పరమో ధర్మః" అని మాత్రమే మన చెప్పలేదని "ధర్మ హింస తథీవ చ" అనికూడా చెప్పారని అంటే అహింసా పరమ ధర్మమని చెప్పడంతో పాటు ధర్మ సేవలో హింస కూడా అంతే మ-ఖ్యమని శాస్త్రవచనమని పేర్కొన్నారు. ఎవరైనా హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించే విధంగా మాట్లాడితే సహించేది లేదని, తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కవులూరులో కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి అనూహ్య స్పందన

- మైలవరం తెదేపా అభ్యర్థి కెపి కి ఘనస్వాగతం








**జి.కొండూరు,మే 9 (వార్తాప్రభ) :** మండలంలోని కవులూరు గ్రామంలో గురువారం సాయంత్రం మైలవరం నియోజకవర్గ టీడీపీ మహా కూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ కి గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభించింది. వసంత ఎన్నికల ప్రచారం కొత్తకవులూరు నుంచి ప్రారంభించారు.రహదారులన్నీ ఎన్డీఏ మహాకూటమి జెండాలతో నిండిపోయాయి.బీజేపీ జనసేన,తెదేపా నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారానికి భారీగా తరలివచ్చారు. ముఖ్యంగా యువత భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు అందజేయాలని,ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ), తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జువ్వా రాంబాబు,బీజేపీ, జనసేన,టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాన్న ఆశయ సాధనకు అమ్మను గెలిపించండి : సాయి తర్షిత్



**ఏలేశ్వరం,మే 9 (వార్తాప్రభ) :** దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా ఆశయ సాధనలో భాగంగా నియోజక వర్గ ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థినిగా పోటీ చేయుచున్న తన తల్లి వరుపుల సత్య ప్రభ రాజా గెలుపు కోసం తనయుడు వరుపుల వారసుడు.నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ యువ నాయకులు,యువకిశోరం సాయి తర్షిత్ ఏలేశ్వరం నగర పంచాయతీ 15,16 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. టిడిపి శ్రేణులు సాయి తర్షిత్ ఘన స్వాగతం పలికారు. అడుగడుగున మహిళలు వారింటికి స్వాగతం పలుకుతూ, పూలు చల్లుతూ,హారతులు ఇస్తూ. బ్రహ్మరథం పట్టారు.. అమ్మని గెలిపించే బాధ్యత మాది అంటూ తర్షిత్ కి హామీ ఇచ్చారు.యువకులు తర్షిత్ తో ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.యువకులు అంతా రాజన్న వారసుడు వచ్చాడు అంటూ నినాదాలుతో ప్రచారం హోరెత్తించారు.ప్రచారంలో భాగంగా తర్షిత్ కర పత్రాలు పంచుతూ మ్యానిఫెస్టోలో అంశాలు ప్రచారం చేస్తూ అమ్మని గెలిపించాలని, సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరారు.స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు కార్యకర్తలు,కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఉగ్గుపాలతో రంగరించిన చందంగా టిడిపి ప్రచారం



**విస్సన్నపేట,మే 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో రాష్ట్ర టిడిపి నాయకులు ఎన్ టి వెంకటేశ్వరరావు మనువడు చైల్డ్ లీడర్ నిహాన్ టిడిపి గెలుపు కొరకు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఉగ్గుపాలతో కొన్ని కుటుంబాలలో రాజకీయ అన్నప్రాసన చేసినట్లుగా ఎన్టీరామారావు చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు అంటూ ఫోటోలు చూపిస్తూ పెంచడం జరుగుతుంది. ఆ కోవలో భాగంగా ఎన్నికల వేడి వేసవి ఉష్ణోగ్రతకు దీటుగా పోటీ పడుతున్న తరుణంలో ఎన్ టీ వెంకటేశ్వరరావు కుమారుడు డాక్టర్ చైతన్య కోడలు సౌమ్య తాత కుంట్ల గ్రామంలో ఉదయం నుండి సకుటుంబ సపరివారంగా ఎంపీ అభ్యర్థిగా కేశినేని చిన్ని కు తిరువూరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కొలికిపూడి శ్రీనివాసరావుకు పోలింగ్ బూత్ లో రెండు ఓట్లు రెండుసార్లు రెండు ఈవీఎంలలో ఒకటవ నెంబర్ గడిలో సైకిల్ గుర్తుపైనే ఓటు వేయవలసిందిగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ దేవుళ్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి చైల్డ్ లీడర్ నిహాన్ "ఆంటీ అంకుల్ అంటూ సైకిల్ గుర్తుకు ఓటు వేయమని చెప్పటం" పరిసర ప్రాంత వాసులను ఆకర్షించడం జరిగింది.

# ప్రతి ఒక్క ఓటు విలువైయింది జిల్లా కలెక్టర్



**కృత్తివెన్ను,మే 9 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటు ఎంతో కీలకమైనది, విలువైనదని గుర్తించి గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. కృత్తివెన్ను మండలం నిడమర్రు గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ(దళిత వాడ) గ్రామస్తులు రానున్న ఎన్నికలను బహిష్కరిస్తామన్న నేపథ్యంలో జిల్లా ఎన్నికల అధికారి డీకే బాలాజీ అప్రమత్తమై జిల్లా పోలీస్ అధికారి అద్నాన్ నయీం అస్మితో కలిసి గురువారం ఉదయం ఆ గ్రామం సందర్శించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి గ్రామస్తుల విన్నపాలను ఎంతో ఓపిక ఆలకించారు. గ్రామస్తులు మోహన్ సర్వేశ్వరరావు పలువురు ఎస్సీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తమ గ్రామంలో గత 50 సంవత్సరాలుగా పోలింగ్ కేంద్రం 208 ఉండేదని అయితే ఈసారి ఆ కేంద్రాన్ని పక్కన ఉన్న గౌడుపాల్యానికి మార్చారని, దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని, తమ గ్రామంలోని పోలింగ్ కేంద్రమైన తుఫాను షెల్టరు శిధిలావస్థకు గురి కావడంతో అక్కడికి మార్చామని చెబుతున్నారని, వాస్తవానికి తమ గ్రామంలో కమ్యూనిటీ హాల్ భవనము ఉన్నదని అందులోనే గతంలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అదేవిధంగా ప్రస్తుత సాధారణ ఎన్నికలు కూడా అక్కడే జరిపేలా పోలింగ్ కేంద్రం మార్పు చేయాలని లేదా తాత్కాలికంగా అయిన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రం మార్పు చేయడంలో తప్పులు చేసిన సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తుల భావనలతో తాను ఏకీభవిస్తున్నానని, వారు అడిగే విషయంలో న్యాయం ఉందని చెప్పారు. ఇదివరకు పోలింగ్ కేంద్రం మార్పు గురించి గ్రామస్తుల అభిప్రాయాన్ని సేకరించి అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి పోలింగ్ కేంద్రం మార్పు గురించి ఈ సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన సిఫారసు చేస్తూ ప్రతిపాదనలు పంపామన్నారు. వారు ఏ కారణం చేత ఒప్పుకోలేదో ఇంకా తెలియలేదని, ఇంకా పోలింగ్ కేంద్రం మార్పు విషయం ఆమోదించలేదన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం వేర్వేరు అని వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో చేసేది ఏమీ లేదని, మార్పు చేయడానికి వీలు లేదని, తాత్కాలిక పోలింగ్ కేంద్రం కూడా ఏర్పాటు చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఇప్పటికే గౌడుపాలెం పోలింగ్ కేంద్రానికి ఈవీఎంలు, పోలింగ్ సిబ్బంది అందరూ కేటాయింపు జరిగాయని వివరించారు. అవసరమైతే గ్రామస్తులు ఆర్టిఐ కింద దరఖాస్తు చేసుకొని జిల్లా ఎన్నికల యంత్రాంగం పంపిన వివరాలను కోరిన పక్షంలో వాటిని అందజేస్తామన్నారు. అంతేగాక చదువుకున్న వారు ఎవరైనా సరే ఇప్పుడే తన వద్దకు వస్తే ఉత్తర ప్రత్యుత్తరాల దస్త్రాన్ని కూడా చూపిస్తామని చెప్పారు. అధికారిగా కాకుండా మీలో ఒకరిగా మీ వద్దకు వచ్చానని, ఓటు వేయడం మానకండి అని కోరారు. ఈ ఎన్నికల వరకు ప్రస్తుతం గౌడుపాలెంలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో నిడమర్రు దళితవాడ గ్రామం 400 మంది ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క ఓటు చాలా విలువైనదని, వారి ఓట్లు ఈ నియోజకవర్గానికి, రాష్ట్రానికి, దేశానికి చాలా కీలకమన్నారు. వారికి ఏమైనా భయాందోళన గాని, ఒత్తిళ్లు గాని ఉంటే చెప్పాలని వారికి గట్టి పోలీసు రక్షణ కల్పించి, ధైర్యంగా ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తాను చిన్నతనంలో కర్ణాటక రాష్ట్రంలో ఒక్క ఓటుతో ఓడిపోయిన సందర్భాన్ని జిల్లా ఎన్నికల అధికారి ఉదహరించారు గతంలో వీఆర్వో లేదా కిందిస్థాయి ఉద్యోగులు ఎవరైనా నివేదికలు పంపడంలో గాని, ఏదైనా లోపం గాని, తప్పుగాని చేసి ఉంటే విచారణ జరిపి బాధ్యులైన వారి పైన తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విషయంలో గ్రామస్తులకు జరిగిన ఇబ్బందులకు మన్నించాలన్నారు. తన విన్నపాన్ని గౌరవించి గ్రామస్తులు తప్పనిసరిగా వారి ఓటు హక్కును గౌడు పాలెం పోలింగ్ కేంద్రంలో వినియోగించుకోవాలని కోరారు. ఓటు వేయకుండా ఎవరైనా అడ్డుకునే పక్షంలో ప్రశాంత వాతావరణంలో వారు ఓటు వేసేందుకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎన్నికలు పూర్తయ్యాక మరల నూటికి నూరు శాతం పోలింగ్ కేంద్రం మార్పు కోసం ప్రతిపాదనలు ఎన్నికల సంఘానికి పంపి ఫోన్ ద్వారా కూడా తెలియజేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. చూపిస్తామని చెప్పారు. గ్రామస్తులు మోహన్ జిల్లా కలెక్టర్ వద్దకు రాగా వారు అతనికి ఆ దస్త్రాన్ని చూపించారు. దీంతో అతను సంతృప్తి చెందారు. జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ గ్రామస్తులు శాంతియుతంగా వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎవరు కూడా భయాందోళనకు గురి కావద్దని ప్రశాంత వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. తదుపరి ఆ గ్రామస్తులందరూ మాట్లాడుకుని ప్రస్తుతం రానున్న ఎన్నికల్లో ఓటు తప్పకుండా వేస్తామని జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ వచ్చే ఎన్నికల కైనా తమకు తప్పనిసరిగా తమ గ్రామంలోనే పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పెడన రిటర్నింగ్ అధికారి పి వెంకటరమణ, డిఎస్పి రమేష్, పలువురు ఎస్సీ సంఘాల నాయకులు, నిడమర్రు దళితవాడ గ్రామస్తులు పాల్గొన్నారు.



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని మాలలు అందరూ మళ్ళీ జగనే సీఎం కావాలని కోరుకుంటున్నారు.. కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో పంతగాని సురేష్ ఆధ్వర్యంలో గుడివాడ నియోజకవర్గం ఓటర్లు అందరూ కూడా వైఎస్ఆర్ సీపీకి ఓటు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరక్కుండా ఉండాలంటే బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీలను ఓడించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సముచిత స్థానం కల్పించేది వైఎస్ఆర్సిపి పార్టీ అని జగనన్న విద్యాదీవన అమ్మబడి గోరుముద్ద అక్కా చెల్లెమ్మలకు అందించే సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే వైఎస్ఆర్సిపికి రెండు ఓట్లు వేయాలని జిల్లా అధ్యక్షులు పంతగాని సురేష్ కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మాల మహానాడు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.**

–గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :

# గుడివాడలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న.. కూటమి పార్టీల అభ్యర్థులు వెనిగండ్ల రాము ఎంపీ బాలశౌరీ లు

- కూటమి అధికారంలోకి రాగానే ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని బాలశౌరీ, రాముల హామీ..
- గుడివాడలోని పలు వార్డుల్లో ఎంపీ బాలశౌరీ మరియు వెనిగండ్ల రాముల రోడ్ షో కార్యక్రమం..





**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** పట్టణంలో ఎంపీ వల్లభనేని బాలశౌరీ – ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము లు విస్తృత పర్యటన చేశారు. జన ప్రభంజనం మధ్య గుడివాడ పట్టణంలో ఎంపీ వల్లభనేని బాలసౌరి, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం గావించారు. పట్టణంలోని 1, 36, 35, 34, 33, 32, 31, 25, 21, 24 వార్డుల్లో ప్రజలకు అభివాదాలు చేస్తూ.. బాలశౌరీ, రాము లు రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలశౌరీ మాట్లాడుతూ గుడివాడలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే గేట్ లపై ఫ్లైఓవర్ పట్టుదలతో సాధించాను, ఆ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే అమృత్ నిధులు, కేంద్ర ప్రభుత్వ నిధులతో గుడివాడలో త్రాగునీటి –రోడ్ల సమస్య పరిష్కరించే బాధ్యత నాదన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్లు విడుదల చేస్తున్న.. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా విడుదల కాకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ముఖ్యంగా కేంద్ర నిధులతో గుడివాడను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాను అని ఎంపీ వల్లభనేని బాలశౌరీ వెల్లడించారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడలో 20ఏళ్లుగా సాగుతున్న రాక్షస పాలనకు ప్రజలు ఓటుతో అంతం పలకాలని పిలుపునిచ్చారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ఆర్థిక పరమైన న్యాయం కేవలం ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నాయకులకే జరిగిందన్నారు. ముఖ్యంగా గుడివాడలో కొడాలి నాని వ్యవస్థలను నిర్వీర్యం చేశాడు. గుడివాడలో విద్యావంతులు, కష్టపడే యువతకు 20 వేల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించామని ఆయన తెలిపారు. మన గుడివాడ అభివృద్ధి, భావితరాల భవిష్యత్తుకు ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరీను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు, మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకురాలు దోవారి పవిత్ర, వివిధ వార్డుల టిడిపి జనసేన కమిటీల సభ్యులు, గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**తూర్పుకృష్ణా ప్రాజెక్టు కమిటీ మాజీ ప్రెసిడెంట్ గుత్తా చంటి సారధ్యంలో.. :** గుడివాడ నియోజకవర్గం రూరల్ మండలం శేరీదింటకుర్రు గ్రామం సీనియర్ తెలుగుదేశం నాయకులు గుత్త శివరామకృష్ణ (చంటి) ఎన్నికల ప్రచారం చేసినారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ గెలుపు కోసం ఇంటికి ప్రచారం నిర్వహించారు. బందరు పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరీని గ్లాసు గుర్తుపై ఓటు వేసి అలాగే తెలుగుదేశం పార్టీ గుడివాడ ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్ల రాము ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించవలసిందిగా కోరుచూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు మెండు వీర్రాజు, మేడేపల్లి వెంకటేశ్వరరావు, పెనుగమెంటు విజయబాబు, మేడేపల్లి జోజి, మేడమ్ జోజి మరియు బొమ్ములూరు టిడిపి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ కొడాలి నాని గెలుపును కాంక్షిస్తూ.. గుడివాడ లో విస్తృతంగా పర్యటించిన యాంకర్ శ్యామల

**గుడివాడ (నందివాడ),మే 9 (వార్తాప్రభ) :** నందివాడ మండలంలో ఎమ్మెల్యే కొడాలి నాని, సినీ యాంకర్ శ్యామల లు గురువారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పుట్టగుంట గ్రామంలో యాంకర్ శ్యామల కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని గడపగడప ప్రచారం చేశారు. సీఎం జగన్ కు మద్దతుగా ఎమ్మెల్యే కొడాలి నానిను గెలిపించాలంటూ ఓటర్లకు శ్యామల విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా యాంకర్ శ్యామల మీడియాతో మాట్లాడుతూ కొడాలి నాని అన్న ఎన్నికల ప్రచారం చూస్తుంటే తనలో ఎంతో ఉత్సాహం నింపిందని, ప్రతి ఇంట్లో ఆయనను కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారన్నారు. గుడివాడలో అసలు ఎన్నికల ప్రచారం చేయాల్సిన అవసరం లేదు, నూరు శాతం గెలిచేది కొడాలి నానినే నని శ్యామల చెప్పారు. గుడివాడ గడ్డ అంటే కొడాలి నాని అడ్డా అని ఎందుకంటారో నేడు నేను ప్రత్యక్షంగా చూశానన్నారు. కొడాలి నాని అన్న ప్రజలతో మమేకమవుతున్న తీరు చూస్తుంటే ఆయన ఎంత గొప్పవాడో అర్థమవుతుందని శ్యామల అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిజమైన లీడర్ లా కొడాలి నాని కష్టపడుతున్నారన్నారు. నమ్ముకున్న ప్రజలకు మంచి చేయడం కోసం సీఎం జగనన్న ఎంతవరకైనా వెళ్తారు.. ఎన్ని కష్టాలైనా ఎదుర్కొంటారు.. ఎంతమంది వచ్చినా



అడ్డుకుంటారని శ్యామల పేర్కొన్నారు. 13వ తేదీన ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేసి మనకోసం నిలబడే నిజమైన లీడర్లను గెలిపించుకోవాలని యాంకర్ శ్యామల పిలుపునిచ్చారు. ప్రచారంలో జడ్పిటిసి కందుల దుర్గా కుమారి, ఎంపీపీ పెయ్యల ఆదామ్, వైస్ ఎంపీపీ పూడి సుధాకర్, వైసిపి నాయకులు కందుల నాగరాజు, సర్పంచ్ తెన్నేటి భాస్కర్ రెడ్డి, తోట నాగరాజు, పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్సిపి శ్రేణులు ప్రజానీకం పాల్గొన్నారు.

# బాబు, లోకేష్‌లకు కొడాలి నాని స్ట్రాంగ్ కౌంటర్..



**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** చంద్రబాబుకు కావాల్సింది అధికారమే.. అందుకోసం గాడిద కాళ్లైనా పట్టుకుంటాడని కొడాలి నాని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు. మంగళగిరిలో నారా లోకేష్ గెలిచే సీన్ లేదు అంటూ కొడాలి నాని కామెంట్స్ చేశారు. కాగా, కొడాలి నాని గురువారం నందివాడ మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేదల మద్దతు ఉంది. ఈ ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ సీట్లు సాధిస్తాం. సీఎం జగన్‌పై ప్రజలకు పూర్తి నమ్మకం ఉంది. గతంలో టీడీపీ చేసిందేమీ లేదు. ఇప్పుడు చేస్తామన్నా టీడీపీ ఎవరూ నమ్మడం లేదు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు అసెంబ్లీ టీడీపీ నేతలే మద్దతిచ్చారు. మంచి చట్టమని పయ్యావుల కేశవ్ చెప్పాడు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి చంద్రబాబు అబద్దపు ప్రచారం చేస్తున్నాడు. రాష్ట్రంలో ఎప్పటి నుంచో కొనసాగుతున్న పథకాలకు డబ్బులు పడకుండా కూటమి అడ్డుకుంది. నిధుల కోసం ప్రభుత్వం కోర్టుకు వెళ్లి పోరాడాల్సిన పరిస్థితి తెచ్చాడు. చంద్రబాబు ఏం పోయేకాలమని వృద్ధులు, మహిళలు బూతులు తిట్టుకుంటున్నారు. చంద్రబాబుకి మాడు పగిలేలా ప్రజలు తీర్పు ఇవ్వనున్నారు. చంద్రబాబుకి ఇవే ఆఖరి ఎన్నికలు. పప్పు లోకేష్ మంగళగిరిలో కూడా గెలవడు. మతి భ్రమించి సీఎం గురించి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. చంద్రబాబును ఈ రాష్ట్రం నుంచి సాగనంపడానికే ఈ ఎన్నికలు. చంద్రబాబుకి ప్రజలు చరమగీతం పాడటం ఖాయం అంటూ కామెంట్స్ చేశాడు.

# కాంగ్రెస్ అధికారలోకి వస్తే.. మొదటి సంతకం ప్రత్యేక హొదా కే.. కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శిష్టా దత్తు



**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** గురువారం కాంగ్రెస్ అభ్యర్థి వడ్డాది గోవిందరావు పార్టీ ఇంటింటి ప్రచారం పుట్టగుంట పరిసర గ్రామాల్లో జరిగింది. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెనుక పడడానికి కారణం రాష్ట్ర విడిపోవడం, అందులో మనం ఓడిపోవడం జరిగింది.. తెలంగాణ గెలవడం జరిగింది కేవలం ఆ ఒక్క కారణం వల్ల మన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీని దూరం చేసుకోవడం జరిగింది. కానీ ఆనాడే కాంగ్రెస్ పార్టీ అధికారంలో కూర్చుంటే మన రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హొదా వచ్చేది కాబట్టి ఈసారి ఎన్నికల్లో ప్రజలందరూ ఆలోచించి రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం తీసుకొస్తే రాహుల్ గాంధీ మొదటి సంతకం ప్రత్యేక హొదాకే చేస్తారు అని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శిష్టా దత్తు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డాది గోవిందరావు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడానికి మరికొద్ది రోజులే ఉంది, భారతదేశ ప్రజలకు మంచి రోజులు ముందున్నాయి. గత 20 సంవత్సరాలుగా యువతకు కంప్యూటర్ శిక్షణ మరియు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించడం వంటి సేవా కార్యక్రమాలు అలాగే ఎంతోమందికి ఆర్థికంగా ఉపయోగపడటానికి లోన్లు ఇప్పించడం జరిగిందన్నారు. ఈసారి రాహుల్ గాంధీ గారి ప్రధాని అయితే మహిళలకు సంవత్సరానికి లక్ష రూపాయలు నెలకు 8333 రూపాయలు వారి అకౌంట్లో వేయడం జరుగుతుంది. ఇల్లు కట్టుకునే వారికి 5 లక్షల ఆర్థిక సహాయం, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య లాంటి ఎన్నో మంచి మంచి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుంది. కాబట్టి ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సదర్ల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ వైఎస్ఆర్సిపిలో కొనసాగుతున్న చేరికలు

- 5వవార్డు టిడిపి.. జనసేన యువత పార్టీలో చేరికలు, పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించిన నాయకులు కొడాలి చిన్ని మరియు పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను లు

**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** గుడివాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వెల్లువలా చేరికలు కొనసాగుతున్నాయి. ఏలూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గుడివాడ ఐదో వార్డుకు చెందిన టిడిపి మరియు జనసేన యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొడాలి చిన్ని, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను లు యువతకు పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని చేస్తున్న కృషి పేద వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ చేస్తున్న మంచి పనులు నచ్చి తాము వైసీపీలో చేరామని పార్టీల చేరిన యువత పేరుకున్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను మాట్లాడుతూ ఫ్యాన్ కు ఓటేస్తేనే రాష్ట్రంలో అక్క చెల్లెమ్మల రాజ్యం కొనసాగుతుందని ఫ్యాన్ కు ఓటేస్తేనే లంచాలు వివక్ష లేకుండా పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచన చెయ్యాలని ఎన్ని అడ్డంకులు వచ్చిన పేద వర్గాల ఉన్నతికి సీఎం జగన్ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. అన్ని వర్గాలకు మంచి చేస్తున్న సీఎం జగన్ నాయకత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలుపుతూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని గొర్ల శ్రీను పిలుపునిచ్చారు. ఎన్నికల అనంతరం దేశాన్ని వదిలి వెళ్ళిపోయే వ్యక్తులకు ఓట్లు వేయడం వల్ల ఉపయోగం ఏమి ఉండదని నిత్యం ప్రజల కోసం కష్టపడే



కొడాలి నాని అఖండ మెజార్టీతో గెలిపించి గుడివాడ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రజానీకానికి గొర్ల శ్రీను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, పార్టీ నాయకులు కె. ఆంజనేయ ప్రసాద్, తదితర నాయకులు పాల్గొనగ.. ఐదవ వార్డు యువత గంట కుమార్, వెంపల గోపాల్ ఆధ్వర్యంలో లక్ష పతుల శివ శేఖర్, శొంఠి రాంబాబు, నాగరాజు, లీలా కుమార్, సతీష్, సురేష్ అంకెం, మహేష్, శ్యామ్, శ్రీను, అద్దంకి భార్గవ్ తదితర యువకులు వైసీపీలో చేరిన వారిలో ఉన్నారు.

# జవహర్ నగర్ లో విస్తృత ప్రచారం చేసిన పట్నం మనీషా రెడ్డి



**జవహర్ నగర్,మే 9 (వార్తాప్రభ) :** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని పలు డివిజన్లలో రోడ్ షోలో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి, కూతురు మనిషా రెడ్డి కి ఘన స్వాగతం పలికిన జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,కార్పొరేటర్లు, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, చింత విజయ, మహిళ నాయకురాలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పలు డివిజన్లో రోడ్ షోలో పాల్గొన్నారు.

# నెహ్రూ, ఉదయ్ ప్రచారం



**కిర్లంపూడి,మే 9 (వార్తాప్రభ) :** కిర్లంపూడి మండలం సింహాద్రిపురంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు జ్యోతుల నెహ్రూ, ఈ టైం ఉదయ్ కలిసి బైక్ ర్యాలీగా చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం ప్రారంభించి జగపతినగరం, చిల్లంగి, కిర్లంపూడి, ముక్కొల్లు రామకృష్ణాపురం, రాజుపాలెం, వీరవరం, రామచంద్రాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ జిల్లా ఎన్నికల టిడిపి అబ్జర్వర్ తోట నవీన్, జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, టీ టైం ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీలో సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి అమలు చేయకుండా సంపాదనే ధ్యేయంగా నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీయడం సబబు కాదన్నారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలు టీడీపీ, జనసేన పార్టీలకు ఓటు వేసి వైసీపీకి గట్టి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌కు మద్దతుగా.. రాష్ట్రం లోని 175 నియోజక వర్గాల్లో మాలల జేఏసీ ప్రచారం



**గుడివాడ,మే 9 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలన్ని సీఎం జగన్ నాయకత్వానికి మద్దతుగా ఉన్నాయని ఏపీ మాలల జేఏసీ అధ్యక్షుడు పొంగిలేటి జయరాజు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు & రాష్ట్ర మాలల జెఏసి ఉపాధ్యక్షులు శావ నాగజగన్ బాబురావు, మాల మహానాడు రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గంటా తిరుమలరావు అన్నారు. గుడివాడ వైసీపీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జయరాజు, బాబురావు మరియు తిరుమల రావుల మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వర్గాలు మరియు ఎస్సీ వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్డీఏ కూటమి రాజకీయ స్వార్థానికి బలికాకుండా ఉండేందుకు రాష్ట్రంలోని మాల సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడడం జరిగిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసి తీరతామని చంద్రబాబు ప్రకటించడం దారుణమన్నారు. మాలల ఓట్లు మాకు అవసరం లేదు అనేలా ఎన్డీఏ కూటమి వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి స్వార్థ రాజకీయాలను వ్యతిరేకిస్తూ అన్ని పార్టీల్లో ఉన్న మాలలు అందరం ఐక్యంగా జేఏసీగా ఏర్పడి వైసీపీకి మద్దతు తెలిపామని జయరాజు, బాబురావులు పేర్కొన్నారు. తన పదవీకాంక్షతో అన్నదమ్ముల వలే ఉన్న మాల మాదిగల మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టడం దారుణమన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలోని మాలలందరం చంద్రబాబుకు తగిన గుణపాటం చెబుతామని హెచ్చరించారు. జేఏసీ తరపున 175 నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యం-ఎమ్మెల్యే వసంత

- జగన్మోహన్ రెడ్డి ఎన్నో విషయాల్లో మాట తప్పి మడమ తిప్పారు
- ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారు.
- ఏపి లో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదు
- ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచారు





**జి.కొండూరు,మే 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఎన్డీయే కూటమితోనే సాధ్యం మని మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం మహాకూటమి ఎమ్మెల్యే అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కవులూరు,వెలగలేరు గ్రామాలలో వసంత కృష్ణ ప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయనతోపాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో విషయా ల్లో మాట తప్పి మడమ తిప్పారని అన్నారు.ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారని, దీనివల్ల ఎంతో మంది భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కరవైందన్నారు. రాజధాని విషయంలో నేను ఇల్లు, ఆఫీస్ ఇక్కడే కట్టుకున్నానని చెప్పి, దీనిపై అసెంబ్లీలో కూడా ప్రస్తావించి సీఎం మాట తప్పారన్నారు. రాజధానిని మూడు ముక్కలు చేయడానికి సరైన కారణం లేదన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని కి పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచడంతో పరిశ్రమలు పెట్టినప్పటికీ నష్టాలతో మూతపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ఏపీ కి పెట్టుబడులు లేవన్నారు.దీనివల్ల నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందని అన్నారు.ఏపీలో ఉన్నత చదువులు చదివి ఎందరో యువకులు కూలి పనులకు వెళ్తున్నా రని తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీల కూటమిని గెలిపించడానికి ప్రతి ఒక్కరూ యుద్ధంలో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన భారీ జనసంద్రోహం మధ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మైలవరం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సర్నాల తిరుపతిరావు
–జి.కొండూరు,మే 9 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188